
మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను





సంపుటి 10 | సంచిక 39 | కర్నూలు | బుధవారం 05 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## సీఎంతో భేటీ..

# ఆయనకు ఎమ్మెల్సీ ఖాయమేనా..



అమరావతి, మార్చి 04(శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత్తం ఎమ్మెల్యే ఎన్నికల జాతర నడుస్తోంది. ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసి, ఫలితాలు వస్తుండగ.. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం నడుస్తోంది. ఈ కోటాలో తమ సీటు కన్ఫామ్ చేసుకునేందుకు తెలుగు దేశం పార్టీలోని సీనియర్ నేతలంతా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు ఎమ్మెల్యే ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ లాబీల్లో చక్కర్లు కొడుతూ హంగామా చేస్తున్నారు.ఇదిలాఉంటే.. తాజాగా సీఎం చంద్రబాబుతో కొమ్మాలపాటి శ్రీధర్ సమావేశమయ్యారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఇస్తామనీ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంను కొమ్మాలపాటి భేటీ కావడం.. ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు అర్థమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. భాష్యం ప్రవీణ్‌కు టికెట్ కేటాయించారు. దీనికి బదులుగా కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధినేతపై నమ్మకంతో.. ఎలాంటి వివాదం లేకుండా తన నియోజకవర్గంతో పాటు పల్నాడు జిల్లాలోని 7 స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారు. కొమ్మాలపాటి కష్టాన్ని గుర్తించిన అధిష్టానం.. ఆయనకు ఎమ్మెల్సీ కన్ఫామ్ చేసినట్లు తెలుస్తోంది.ఏపీలో మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా.. జనసేన నుంచి నాగబాబు పేరు ఇప్పటికే ఫిక్స్ అయ్యింది. వంగవీటి మోహనరంగా పేరు కూడా ఎమ్మెల్సీగా ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. పిఠాపురం టీడీపీ నేత ఎస్ వి ఎస్ వర్మకు కూడా ఎమ్మెల్సీ ఖాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. అంటే.. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. 4 స్థానాలకు అభ్యర్థుల పేర్లు అనధికారికంగా ఖరారయ్యాయి.ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. నామినేషన్ల స్వీకరణకు మార్చి 10 చివరి తేదీ. మార్చి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మార్చి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మార్చి 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## నిరుద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఏపీపీఎస్సీ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏపీపీఎస్సీ తో పాటు పలు ఏజెన్సీలు నిర్వహించే డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ఉద్యోగాలకు వయో పరిమితి పెంచుతూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. యూనిఫాం సర్వీసెస్‌కు 2 సంవత్సరాల వయో పరిమితి, నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు 34 ఏళ్ల నుంచి 42 ఏళ్లకు వయో పరిమితిని పెంచుతూ ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది సెప్టెంబరు 30 లోపు జరిగే పరీక్షలకు ఇది వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.




# ఈ నెలలోనే మెగా డీఎస్సీ విడుదల

## మరోమారు స్పష్టం చేసిన మంత్రి లోకేశ్



అమరావతి,మార్చి4((శ్రీచక్ర): ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే భాధ్యత తమదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని, 1.82 లక్షల పోస్టులు గత టీడీపీ హయాంలోనే భర్తీ చేశాం అని తెలిపారు. ఆంధప్రదేశ్ శాసన మండలిలో రెండోరోజు ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్, నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానాలు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. 1.82 లక్షల పోస్టులు గత టీడీపీ హయాంలోనే భర్తీ చేశాం. ఎట్టి పరిస్థితుల్లోను మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే భాధ్యత మాది. వాస్తవాలు తెలుసుకుని వైసీపీ సభ్యులు మాట్లాడాలి' అని అన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని త్వరలోనే అమలు చేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. తల్లికి వందనం పథకానికి బ్జడెట్లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

# విశ్వసనీయ భాగస్వామిగా భారత్



న్యూఢిల్లీ (శ్రీచక్ర): నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేయగల విశ్వసనీయ భాగస్వామిగా భారత్ వైపు ప్రపంచం చూస్తున్న తరుణంలో భారతీయ పరిశ్రమ రంగం ప్రపంచ అవకాశాల సద్వినియోగానికి 'భారీ చర్యలు' తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం కోరారు. 'నియంత్రణ, పెట్టుబడి, వ్యాపార సంస్కరణలు, నిర్వహణలో సౌలభ్యం' అంశంపై బడ్జెట్ అనంతర వెబినార్‌లో మోడీ ప్రసంగిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల వల్ల ఏర్పడిన సప్లై చైన్ అంతరాయాల నడుమ ప్రపంచానికిప్పుడు అధిక నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి చేయగల, ఆధారపడదగిన సప్లై చైన్ ఉన్న విశ్వసనీయ భాగస్వామి అవసరం ఉన్నదని చెప్పారు.'మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది, మీ అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం. ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా. మనం వీక్షకులుగా ఉండిపోరాదు, దీనిలో మీకు పాత్ర ఉందని మీరు గ్రహించవలసి ఉంటుంది, మీ కోసం అవకాశాలను మీరు కోరుకోవలసి ఉంటుంది' అని ప్రధాని మోడీ పారిశ్రామిక అధిపతులతో చెప్పారు. ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నదని, సంస్కరణలు చేపట్టడానికి, ఆర్థిక [illegible], పారదర్శకతకు.సమ్మిళిత వృద్ధికి తన నిబద్ధతను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. 'ఇప్పుడు భారత్ ప్రపంచానికి వృద్ధి మార్గదర్శక దేశం. సంక్లిష్ట సమయాల్లో ధీరచిత్తంతో ఉండగలనని భారత్ నిరూపించింది. ప్రస్తుతం ప్రతి దేశంభారత్‌తో తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని పటిష్ఠం చేయాలని వాంఛిస్తోంది. మన ఉత్పత్తి రంగం ఈ భాగస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని మోడీ ఉద్ఘాటించారు. ప్రభుత్వ నిలకడ, సంస్కరణలకు హామీ కారణంగా పరిశ్రమ నూతన ఆత్మ విశ్వాసం పొందిందని ఆయన చెప్పారు.'రానున్న సంవత్సరాల్లో ఇది కొనసాగుతుందని ఉత్పత్తి, ఎగుమతుల రంగాల్లో సంబంధిత సంస్థలకు హామీ ఇవ్వాలని అనుకుంటున్నా. మీరు దృఢవిశ్వాసంతో ముందుకు సాగి, భారీ అడుగులు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. దేశ ఉత్పత్తి, ఎగుమతుల రంగాలకు కొత్త మార్గాలు తెరచుకున్నాయి' అని మోడీ చెప్పారు. 'రాష్ట్రాలు తమలో తాము పోటీ పడాలిడ ప్రగతిశీలక విధానాలతో రాష్ట్రాలు ముందుకు వస్తే కంపెనీలు వాటిని పెట్టుబడికి ఆకర్షణీయ గమ్యస్థానాలుగా భావిస్తాయి' అని మోడీ సూచించారు.

## వైసీపీ సమాజానికి హానికరం..
## సభలో పయ్యావుల సీరియస్

అమరావతి, మార్చి 4(శ్రీచక్ర): వైసీపీపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో సంచలన కామెంట్లు చేశారు. బడ్జెట్‌పై రిప్లై ప్రారంభించిన మంత్రి.. వైసీపీపై సీరియస్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర పరిస్థితిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతే కాకుండా నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాలను చెప్పారు. బాలయ్య డైలాగ్స్ చెబుతూ ఇరు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను సభ ముందు ఉంచారు మంత్రి పయ్యావులు. వైసీపీ సమాజానికి హానికరం అంటూ కామెంట్స్ చేశారు. సిగరెట్ పెట్టెల మీద స్టాట్యూరీ వార్నింగ్ ఇచ్చినట్టుగా.. వైసీపీ సమాజానికి హానీకరం అంటూ పదే పదే చెప్పాల్సిన బాధ్యత తమసపై ఉందన్నారు. సభకు రాకుండా డ్రాప్ అవుట్ ఎమ్మెల్యేలు బయట కూర్చొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వం గురించి పదే పదే ప్రస్తావించడం దేనికని ప్రశ్నిస్తున్నారన్నారు. వైసీపీ హానికరం అనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గుర్తించారని.. అందుకే ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని తెలిపారు. బక్కోడి బువ్వను లాక్కొని బలిసిపోదామంటే కుదరదని.. గత ప్రభుత్వం బక్కోడి బువ్వను లాక్కొనే ప్రయత్నం చేసింది కాబట్టే.. ప్రజలు కూటమికి అనుకూలంగా అద్భుతమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. "లిక్కర్ , సిగరెట్ పై వేసే స్టాట్యటరీ వార్నింగ్‌లాగా వైసీపీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాన్ని శాసన సభ్యులు జనం లోకి తీసుకువెళ్ళాలి. మీరు అనుమతిస్తే నా సమయం తగ్గించుకొని వైసీపీ వారు ఏం మాట్లాడుతారో మాట్లాడమనండి. జీత భత్యాలు, అప్పులు, వడ్డీలకు వచ్చే ఆదాయం సరిపోతుంది అది కూడా 1శాతం లోటు ఉంది ... దీనిలో కమిటెడ్ ఎక్సపెండీచర్ చూపలేదు. అప్పు చేయడం తప్పుకాదు... చేసిన అప్పు క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్‌లో చేయాలి.. చంద్రబాబు ఉన్నప్పుడు వ్యవసాయ రంగం 16 శాతం.... సేవల రంగం 12 శాతం ఉండగా.. . జగన్ వచ్చాక వ్యవసాయం, సేవల రంగం 3 శాతం పడిపోయింది. ఈ మూడు శాతం ఉంటే 76 వేల కోట్లు అదనంగా వచ్చేది. అధికారులను అందరికి ఇదే డైరెక్షన్‌లో ముందుకు వెళ్లే లా చూడాలిని కోరుతున్నా.



# గతంలో ఎప్పుడూ ఇలా విసిలను బెదరించలేదు

## సభలో ఆధారాలు చూపినా చర్చకు ముందుకు రాలే
## ప్రభుత్వం తోకముడించదన్న మండలిలో విపక్షనేత బొత్స



అమరావతి,మార్చి4(శ్రీచక్ర): రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై విచారణకు సవాల్ చేసిన ప్రభుత్వం తీరా మండలిలో ఆధారాలు చూపగానే తోకముడిచిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ వీసీలతో బలవతంగా రాజీనామాలు చేయించారనే ఆరోపణలపై విచారణకు సిద్దమంటూ సవాల్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపగానే ఎందుకు వెనక్కివెళ్ళారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత ఎక్కడా, ఎప్పుడూ ఇలా వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు లేవని అన్నారు. గవర్నర్ నియమించిన విసిలని ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్, కార్యదర్శులు ఏ విధంగా రాజీనామాలు చేయమని ఆదేశిస్తారు? ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరాం. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపాలంటూ సవాల్ విసిరారు. తీరా సభలో అన్ని వివరాలను ముందుంచడంతో, దానిపై సమాధానం చెప్పలేక దబాయింపులు, బుకాయింపులకు దిగారు. పరుష పదజాలంతో దూషణలకు తెగబడ్డారు. వీసీలు తప్పు చేస్తే విచారించండి, వారిపై చర్యలు తీసుకోండి, ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వం మారగానే వైస్ ఛాన్సలర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించడం దారుణం. ఇది మొత్తం విద్యా వ్యవస్థకే కళంకం అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అనేది ఈ రాష్టానికి జీవనాడి. ఈ ప్రాజెక్ట్ పేరు చెప్పగానే వైఎస్సార్ గుర్తుకు వస్తారు. ఈ ప్రాజెక్టను 45.72 మీటర్లతో నిర్మించిప్పుడే విద్యుత్ ఉత్పత్తి, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు నీరు, ఉత్తరాంధ్రకు తాగునీరు అందుతాయి. కానీ ప్రభుత్వం పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తోంది. పోలవరం ప్రాజెక్టను కేంద్రమే నిర్మించి ఇవ్వాలి. కానీ చంద్రబాబు మాత్రం తన స్వలాభం కోసం కాంట్రాక్టర్ల కోసం తామే నిర్మిస్తామని బాధ్యత తీసుకున్నారు. చివరికి పోలవరం ఎత్తుపైన కూడా చంద్రబాబు రాజీ పడుతున్నారు. రికార్డులను పరిశీలిస్తే ఇందులో వాస్తవాలు బయటపడతాయి. దీనిపై వివరణ ఇవ్వాలని మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ ప్రభుత్వం నుంచి దీనిపై సూటిగా సమాధానం రాలేదు. పోలవరం ఎత్తును తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని అర్థమవుతోంది. వైఎస్సార్‌సీపీగా దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేనేత కార్మికులను గాలికి వదిలేసింది. దీనిపై మండలిలో ప్రశ్నిస్తే శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారంటూ మాపై ప్రభుత్వం ఎదురుదాడి చేస్తోంది. బీసీల గురించి మాట్లాడితే ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేస్తారా? చేనేత కార్మికుల కోసం రూ.వెయ్యి కోట్ల నిధిని పెడతానని మోసం చేసిన ఘనత చంద్రబాబుది. 2019-24 మధ్య వైయస్ఆర్ నేతన్న నేస్తం కింద రూ.960 కోట్లు నేతన్నలకు ఇచ్చాం. రూ.1396 కోట్లు వారి పెన్షన్‌ల కోసం ఖర్చు చేశాం. కానీ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంటూ అంకెల గారడీతో ప్రచారం చేసుకుంటోంది. తమకు అనుకూలమైన మాధ్యమాల్లో లేనిది ఉన్నట్లుగా చాటుకుంటోంది. బలహీనవర్గాల విషయంలో న్యాయం చేయకపోగా వారిని కించపరిచేలా మాట్లాడుతున్నారు. సంక్షోభంలో ఉన్న విద్యుత్ డిస్కామ్ లు వాటిని కాపాడటానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ. 47వేల కోట్లు ఖర్చు పెట్టింది. ట్రూఅప్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన రూ.15 వేల కోట్ల ప్రభారాన్ని ప్రభుత్వమే భరించాలి. 2014-19 లో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అప్పుల్లో కనీసం మూడోవంతు కూడా మా హయాంలో చేయలేదు. రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడా మా పార్టీ అభ్యర్థులు పోటీ చేయలేదు. కూటమి నిలబెట్టిన అభ్యర్థులకు మేం వ్యతిరేకమని మాత్రమే చెప్పాం. ఎవరికీ మద్దతు ప్రకటించలేదు.

# సంపాదకీయం

## జీడీపీతో పాటు తలసరి ఆదాయం పెరగాలి

విదేశాలతో దౌత్యసంబంధాలు, వాణిజ్య వ్యూహాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి సహకరిస్తున్నాయి. కొన్ని దేశాలు స్వతంత్రంగా ఎదుగుతున్నాయి. కొన్ని దేశాలు ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆయుధాల వ్యాపారం చేస్తూ, ఇతర దేశాల సంపదను కొల్లగొడుతూ, తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నాయి. భారతదేశం అనాదిగా విదేశీయుల దౌర్జన్యానికి, దోపిడీకి గురవుతున్నా, నిరంతరం న్యాయంగా జీవించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారత ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నించడం శుభపరిణామం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంవలన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం చవిచూస్తున్న తరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి. భారతదేశంలో అపారమైన సహజ వనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జల సంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నో పర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి. హిందూ మహా సముద్రం అరేబియా సముద్రం, బంగాళాఖాతం సరిహద్దులుగా 7500 కి.మీ పొడవైన సముద్ర తీరప్రాంతం మనకుంది. మానవ వనరులకు కొదవలేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారతదేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయ క్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలో పండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారతదేశంలో ఉన్నాయి. అయితే పరదాస్యం నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలకు దగ్గరవుతున్నా, ఆర్థికంగా బలోపేతమవుతున్నా ఇంకా భారతదేశం వర్ధమాన దేశంగానే పరిగణింపబడడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలకభూమిక పోషిస్తున్నాయి. భారతదేశం స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారతదేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. బ్యాంకింగ్, టెక్నాలజీ, హోటల్స్, టెలీ కమ్యూనికేషన్ మొదలైనవి సేవా రంగానికి సంబంధించినవి. భారత జిడిపిలో వ్యవసాయం సుమారు 18% కలిగి ఉంది. భారత ఆర్థిక వ్యవస్థలో 13 నుండి 14% వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా. ప్రపంచదేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం విశేషం. జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి భారత ఆర్థిక వ్యవస్థ 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని జపాన్‌ను అధిగమించి, సమీప భవిష్యత్తులో 5 ట్రిలియన్ల యుఎస్ డాలర్లకు చేరడం కష్టసాధ్యంకాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్దకాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై త్వరలో 5 ట్రిలియన్ల డాలర్ల మార్కును చేరుకుని మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడు ట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు దీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడడం ముదావహం. ఐఎంఎఫ్ డేటా ప్రకారం ఆర్థికపరంగా భారత్ తర్వాత స్థానాలను యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఆక్రమించాయి. జిడిపి వృద్ధిరేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89 వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం 2936 యుఎస్ డాలర్లు (2 లక్షల 55 వేల రూపాయలు)గా అంచనా వేయబడింది. లగ్జెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్‌లు అధిక తలసరి ఆదాయంతో ధనిక దేశాలుగా పేరొందాయి

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ

హైదరాబాద్, మార్చి 4, (న్యూస్ పల్స్) తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై.. చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా.. వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి కావాలని అడుగుతూనే.. ప్లాన్ ఃలో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు.. వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి..తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి.. ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే.. ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం.. భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు? అధిష్టాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే.. మరోవైపు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని.. దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకరణాలు అడ్డుగా మారితే.. తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు. తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని.. వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు. జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని.. తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట. ఇక మంత్రి పదవుల విషయంలో.. గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి.. తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని.. లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట. ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ.. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇరాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట. ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా.. యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని.. ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా.. మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు.. పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి

# గులాబీ భజనలో తీన్మార్ టీమ్

వరంగల్, హైదరాబాద్, మార్చి 4, (న్యూస్ పల్స్)అధికారంతమున చూడాలి అయ్య వారి చిత్రాలు.. ఈ సామెత కేవలం రాజకీయ నాయకులకే కాదు.. మీడియా అధిపతులకు.. యూట్యూబర్లకు కూడా ఇది వర్తిస్తుంది.. అందువల్లే నయా కాలంలో ప్రజలు ఎవరినీ నమ్మని పరిస్థితి నెలకొంది. మీడియాధిపతులు చెబుతున్న నీతులను.. ప్రసారం చేస్తున్న వార్తలను ఎవరూ విశ్వసించని దుస్థితి ఏర్పడింది. తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మొదట్లో వి6 ఛానల్ లో పనిచేసేవారు. ఆ తర్వాత క్యూ న్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశారు. ప్రశ్నించే గొంతుకగా తనను తాను అభివర్ణించుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంపై ఏకంగా యుద్ధమే ప్రకటించారు. ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి తీన్మార్ మల్లన్న పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకొచ్చింది. పలుమార్లు కేసులు పెట్టింది. జైళ్లకు కూడా పంపించింది. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బయటికి తీసుకొచ్చారు. అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేర్పించారు. ఆ తర్వాత కొంతకాలానికే తీన్మార్ మల్లన్న బిజెపి నుంచి బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ లో చేరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా ద్వారా ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేశారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేసి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మల్లన్న.. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దీనికి తీన్మార్ మల్లన్న సమాధానం చెప్పకపోవడంతో వేచి చూసిన పార్టీ అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత తీన్మార్ మల్లన్న తన క్యూన్యూస్ ద్వారా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మొదలుపెట్టారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని ఎండగట్టడం ప్రారంభించారు. ఇదే క్రమంలో భారత రాష్ట్ర సమితి కీలక నాయకులు కవిత, హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడిన మాటలకు ప్రయారిటీ ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలుగా చర్చలు జరుగుతున్నాయి. క్యూ న్యూస్ లో వస్తున్న వీడియోలను భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేయడం సరికొత్త చర్చకు కారణమవుతోంది. ఈ లెక్కన తీన్మార్ మల్లన్న భారత రాష్ట్ర సమితిలో చేరుతారని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదట్లో బిజెపి.. తర్వాత కాంగ్రెస్.. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి.. అతి తక్కువ కాలంలోనే ఎక్కువ పార్టీలు మారిన నాయకుడిగా తీన్మార్ మల్లన్న నిలిచిపోతారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితికి భజన చేయడానికి తీన్మార్ మల్లన్న కంకణం పట్టుకున్నారని.. ఇకపై అదే పని చేస్తారని వారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పై విమర్శలు గుప్పిస్తున్నారు.

# కిషన్ వర్సెస్ రేవంత్



హైదరాబాద్, మార్చి 4, (న్యూస్ పల్స్) తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఒకవైపు ప్రతిపక్షాలను ఎదుర్కొంటూ.. ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారు. ఏడాది పాలనలో పెద్దగా పొరపాట్లు ఏమీ లేకపోయినా.. సడెన్‌గా ఇప్పుడు కేంద్ర మంత్రిని టార్గెట్ చేయడం తెలంగాణలో హాట్ టాపిక్ అయింది. ఈ విమర్శలు ప్రధానంగా తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధులు, మరియు కేంద్ర?రాష్ట్ర సంబంధాల చుట్టూ తిరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో కిషన్ రెడ్డిని తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా చిత్రీకరిస్తూ, రాజకీయంగా బీజేపీని రక్షణాత్మకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి తరచూ కిషన్ రెడ్డిని హైదరాబాద్ మెట్రో ఫేజ్?2, రీజనల్ రింగ్ రోడ్ మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు, అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి 24న ఒక సభలో, ‘నా మీద కోపంతో హైదరాబాను, తెలంగాణను అభివృద్ధి చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు. బీజేపీ ఎంపీలు నాతో చెప్పారు నిధులు, పథకాలు తెలంగాణకు ఇవ్వొద్దని కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని‘ అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల ద్వారా కిషన్ రెడ్డిని వ్యక్తిగత దురుద్దేశంతో పనిచేస్తున్నట్లు చిత్రీకరించారు. రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రహస్య ఒప్పందం కలిగి ఉన్నారని ఆరోపించడం. ఫిబ్రవరి 28, 2025న ఒక పత్రికా సమావేశంలో, ‘కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులను కేసీఆర్(ఐఅఖీ)ను సంతోషపెట్టడానికి అడ్డుకుంటన్నారు. ఆరు సంవత్సరాల కేంద్ర మంత్రిగా ఒక్క ప్రాజెక్టును కూడా కేబినెట్‌లో తేలేలా చేయలేదు‘ అని విమర్శించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కిషన్ రెడ్డి మరియు బీజేపీపై ప్రజల్లో అనుమానాలు సష్టించే ప్రయత్నం చేశారు. మూసీ రివర్

### ఎక్కడ చెడింది....

పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరిని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ‘సబర్మతి, గంగా నదుల పునరుద్ధరణకు బీజేపీ నిధులు ఇస్తుంది, కానీ మూసీ ప్రాజెక్టుకు వస్తే కిషన్ రెడ్డి విషం చిమ్ముతున్నారు. ఇది రెండు మనసుల వైఖరి కాదా?‘ అని ప్రశ్నించారు. ఈ విమర్శ ద్వారా కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా విఫలమైనట్లు పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన రాసిన లేఖలో, ‘తెలంగాణ కోసం రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు తెచ్చే బాధ్యత కిషన్ రెడ్డిది. కానీ ఆయన తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేస్తున్నారు‘ అని పేర్కొన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి వంటి నాయకులు కేంద్ర మంత్రులుగా తెలంగాణకు ఎంతో చేశారని, కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఈ విమర్శల ద్వారా కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ లక్ష్యం కనిపిస్తుంది. బీజేపీని తెలంగాణలో బలహీనపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడం, మరియు ప్రతిపక్షాలైన ఃఖీ, బీజేపీల మధ్య సంబంధం ఉన్నట్లు నరేటివ్ సష్టించడం దీని ఉద్దేశంగా కనిపిస్తోంది. ఉదాహరణకు, ‘కిషన్ రెడ్డి ఇదేనా నీ నీతి? నిధులు తీసుకరాని దద్దమ్మ? నీకు ఓట్లు అడిగే అర్హత ఎక్కడిది?‘ అని రేవంత్ వ్యాఖ్యానించడం ద్వారా కిషన్ రెడ్డిని ప్రజల ముందు బాధ్యతారహితంగా చిత్రీకరించారు. ఈ విమర్శలకు కిషన్ రెడ్డి కూడా తీవ్రంగా స్పందిస్తూ, రేవంత్ ఆరోపణలను తిరస్కరించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన మాట్లాడుతూ, ‘రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దష్టి మళ్లించడానికి నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్రం పాలసీల ప్రకారం పనిచేస్తుంది, రేవంత్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు‘ అని ఎదురుదాడి చేశారు. ఖఖఖప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు మంజూరైనట్లు, రాష్ట్రం సహకరించడం లేదని కూడా ఆరోపించారు. రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం రాజకీయ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. వ్యక్తిగత దాడులు, రాజకీయ ఆరోపణలతో కూడి ఉన్నాయి. ఈ రాజకీయ ఘర్షణ రాష్ట్రంలో కాంగ్రెస్?బీజేపీ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. మీకు ఈ విషయంలో ఏదైనా నిర్దిష్ట సంఘటన గురించి తెలుసుకోవాలనుకుంటే, దయచేసి చెప్పండి, మరింత వివరంగా సమాధానం ఇవ్వగలను!

# మెదక్ జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు

మెదక్, మార్చి 4, (న్యూస్ పల్స్)ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రజలను కొద్దిరోజులుగా బర్డ్ ఫ్లూ వణికిస్తుంది. బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాప్తి చెందడంతో చికెన్ తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. చికెన్ ముక్కలేనిదే ముద్దదిగని వారుసైతం నెల రోజులుగా చికెన్‌కు దూరమయ్యారు. అయితే, గత వారం రోజులుగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తగ్గుముఖం పట్టడంతో చికెన్ దుకాణాల వద్ద మాంసాహారుల క్యూ పెరుగుతోంది. ఫలితంగా ఇన్నాళ్లు తగ్గిన చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అయితే, తాజాగా.. 8వేల కోళ్లు మృత్యువాత పడటం కలకలం సృష్టిస్తోంది. రాష్ట్రంలోని సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. ఈ రెండు జిల్లాల్లో ఏకంగా ఎనిమిది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం సమీపంలోని ఓ పౌల్ట్రీఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ లోని ఓ కోళ్ల ఫారంలో మూడు రోజుల్లో వెయ్యికి పైగా కోళ్లు వింత వ్యాధితో చనిపోయాయి. దీంతో బర్డ్ ఫ్లూ వల్లే ఈ కోళ్లు చనిపోయాయన్న చర్చ జోరుగాసాగుతుంది. దీంతో స్థానిక ప్రజలు వణికిపోతున్నారు. కోళ్లు మృత్యువాత పడిన ఫారంను జిల్లా పశువైద్య అధికారులు సందర్శించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి.. కొన్నింటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అయితే, కోళ్ల మృతికి స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. అంతేకాక.. మెదక్ జిల్లాలో మరో రెండు పౌల్ట్రీఫాంలలో వందల కోళ్లు మరణించడం గమనార్హం. మొత్తానికి బర్డ్ ఫ్లూ ప్రభావం తగ్గిపోయిందని చికెన్ షాపుల వద్దకు క్యూకట్టిన మాంసాహారాలకు మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వేల కోళ్లు మృత్యువాత పడటం ఆందోళనకు గురిచేస్తోంది.

# రివర్స్ గేర్ లో ఆర్మూర్ కార్

నిజామాబాద్, మార్చి 4, (న్యూస్ పల్స్) ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించుకోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవర్గాల్లో అసలు ఉలుకు పలుకే ఉండటం లేదంట. బాల్కొండ లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారంట. బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అయితే ఓడినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ముఖం చూడలేదు. షకీల్ దుబాయ్‌కి పరిమితం అవ్వడంతో ఆయన భార్య భార్య అయేషా ఫాతిమా ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా కొత్త అయిన ఆమె క్యాడర్‌ని కపడుకోలేక పోతున్నారు. ఇక నిజామాబాద్ అర్బన్, రూరల్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు కేటీఆర్ ఆదేశాలను కూడా లైట్ తీసుకున్నారట. ముందుండి నడిపించే నాయకుడు లేక పోవడంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను కూడా నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
బుధవారం 05-03-2025


## కుర్నీ స్మశాన వాటిక హద్దులను చూపించండి మహాప్రభు...!,



ఎమ్మిగనూరు,మార్చి,4 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్నీ స్మశాన వాటిక తూర్పు భాగం ఉన్న బండి రాస్తా ప్రక్కన మునిసిపాలిటీ అధికారులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారని మాకు తెలిసింది. ఇది అభివృద్ధికి దోహదపడే అంశమే అయినా, ఈ పనులు చేపట్టే సమయంలో స్మశాన వాటిక హద్దులకు భంగం కలగకుండా చూసుకోవాలని మునిసిపల్ అధికారులను కుర్నీ సంఘం నాయకులు కోరుతున్నారు. కుర్నీ స్మశాన వాటిక భూమి (సర్వే నంబర్లు:101-ం-3,101-ః-3,101-అ-3 మరియు 53-ం,ః లో గల స్మశాన భూమి) హద్దులు దాటి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండా, స్మశాన వాటిక భూమిలో పనులు జరగకుండా, మా కుర్నీ సంఘంసమక్షంలోనే పనులుచేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వైయస్ఆర్‌సీపీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్, చేనేత జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ మరియు దైవాచార సంఘ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. మునిసిపాలిటీ అధికారులు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, స్మశాన వాటిక హద్దులను పరిరక్షిస్తూ పనులు చేపట్టాలని కుర్నీ సంఘం కార్యకర్తలు కోరుతున్నారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే కు ప్రజలు సహకరించాలి

### నగరపాలక సంస్థ కమిషనరు రవీంద్రబాబు



కర్నూలు, మార్చి 4 (శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు ఆదేశాల అనుసరించి పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రతి సచివాలయం పరిధిలో వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే ప్రారంభమైనదని, దీనికి నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనరు శ్రీ యస్. రవీంద్రబాబు గారు కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 2,73,576 మంది వర్క్ ఫ్రమ్ హోమ్ చేయుచున్నారని తెలియవచ్చినది కావున వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే కు వచ్చే సచివాలయ ఉద్యోగస్థులకు సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ సర్వే కు18 -50 సంవత్సరాల వయో పరిమితి ఉండి నిరుద్యోగులుగా ఉన్నవారు అర్హులు మరియు ఎ సెక్టార్ నందు అన్ని సౌకర్యములు ఉన్నావా, లేదా తెలుసుకొని వారికీ అన్ని ఎ సెక్టార్ సౌకర్యంలు కల్పించబడునని తెలియచేయడమైనది. కావున ప్రతి ఒక్కరు వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే కు సహకరించి మరియు మార్చి, 10వ తేది వరకు ఈ సర్వే జరుగునని తెలియచేయడమైనది .

## భారతీయ సంస్కృతికి ప్రతిరూపం శ్రీమద్రామాయణం

<u>డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే</u>

<u>లక్ష్మాపురంలో ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు</u>

పగిడ్యాల, మార్చి 4 (శ్రీచక్ర): ఎన్ని తరాలు మారినా, యుగాలు మారినప్పటికీ శ్రీమద్రామాయణం భారతీయ సంస్కృతికి ప్రతిరూపంగానే ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, లక్ష్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ఎస్. భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, కొమారిఆంజనేయులు,ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, తూర్పాటి సామన్న, శరబన్న, యం.స్వామన్న, కాశయ్యా చారి, నరేంద్ర గౌడ్, తిరుపతయ్య,రాముడు గౌడ్, ఆదినారాయణ, లక్ష్యాగౌడ్, నారాయణ గౌడ్, గోవిందు, లక్ష్మరాముడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహామీ కింద పనులను కల్పించాలి

<u>వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో జరుగుతున్న</u>
<u>పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా</u>





కర్నూలు, మార్చి 04 (శ్రీచక్ర): జాబ్ కార్డులు ఉన్న వారందరికీ ఉపాధిహామీ కింద పనులన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పని ప్రదేశంలో పని చేస్తున్న కూలీలతో సంభాషించారు..ప్రతి రోజు పనులకు ఏ సమయానికి వస్తున్నారు, ఎంత సేపు ఉంటారు, కూలీ ఎంత పడుతోంది అని ఆరా తీశారు..వేసవి కాలం అయినందున ఉదయం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు..త్వరలో వేతనం మంజూరు కు సంబంధించి నిధులు విడుదల అవుతాయని కలెక్టర్ కూలీలకు తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు ఎక్కడ నుండి ఎక్కడ వరకు పెట్టారు, ఎంత మంది పనులకు హాజరయ్యారు అని కలెక్టర్ మస్టర్ డేటా ద్వారా వెరిఫై చేశారు. ఎన్ఎంఎస్ఎస్ యాప్ లో అప్డేట్ చేస్తున్నారా, వేతనాలు ఎంత ఇస్తున్నారు, వేతనాలు ఇచ్చినట్లు కూలీలకు రిసీప్ట్ ఇస్తున్నారా అని కలెక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి తో ముగియనందున కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఈ మూడు నెలల్లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరికి ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. ఫామ్ పాండ్ లను కర్నూలు జిల్లాలో ఒకప్పుడుబాగా చేసేవారని, అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ఫామ్ పాండ్ లను తవ్వి నీటిని నిలువ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.×పలుగు చేత పట్టిన జిల్లా కలెక్టర్ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ కాసేపు పలుగు చేత పట్టి కూలీలతో కలిసి మట్టి తవ్వి వారితో ముచ్చటించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ డ్వామా పిడి వెంకటరమణయ్య, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపిడిఓ సుహాసిని, డ్వామా ఎపిడి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదు

<u>మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలకు</u>
<u>వెళ్లి తాగునీటి పరిస్థితులపై నివేదిక ఇవ్వండి</u>
<u>ఉపాధి హామీ పథకం కింద రోజూ లక్ష మందికి పని కల్పించాలి</u>
<u>రెవెన్యూ సర్వీస్ లను గడువు లోపు అందించాలి×జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా</u>






కర్నూలు, మార్చి 4 (శ్రీచక్ర): జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం తాగునీటి పరిస్థితి, ఓూఓఇ సర్వే, ఖఉఖీూ, రెవెన్యూ సర్వీస్ లు, ఔఖీఇఉూ తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవో లు, తహసీల్దార్ లు, ఖీచిూ ఇంజనీర్లు, మునిసిపల్ కమిషనర్ లు తదితరులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి అంశం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ఇందుకు సంబంధించి ప్రతికూల వార్త ఏది వచ్చినా, మండల స్పెషల్ ఆఫీసర్ ను అడుగుతానని కలెక్టర్ స్పష్టం చేశారు.. వచ్చే మూడు నెలల్లో మండల స్పెషల్ ఆఫీసర్ లు తాగునీటి సమస్యల మీద ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల పరిధిలోని అన్ని గ్రామాలను మండల స్పెషల్ ఆఫీసర్లు వెంటనే సందర్శించి, అక్కడ తాగునీటి పరిస్థితులను గురించి పరిశీలించాలన్నారు.. చిన్నచిన్న మరమ్మతులు ఉంటే 15 ఫైనాన్స్ కమిషన్ నిధులతో మరమ్మతులు చేయించాలన్నారు.. అఖచిూ స్కీమ్స్ కు సంబంధించి మండల నిధులు లేదా జిల్లా పరిషత్ నిధులతో మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ సోర్స్ లేకపోతే ట్రాన్స్పోర్టేషన్ కు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సబ్ కలెక్టర్, ఆర్డీవో లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించి మండల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరకు రోజూ 68 వేల మందికి మాత్రమే పనులు కల్పించామని, రోజూ లక్ష మందికి పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ మూడు నెలలు వేరే పనులు ఉండవు కాబట్టి, జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పనులు కల్పించాలన్నారు. ఆదోని, పెద్ద కడుబూరు, కోసిగి, కౌతాళం, పత్తికొండ, తుగ్గలి మండలాలు పని కల్పించడంలో వెనుకబడి ఉన్నారని, ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించి పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సర్వీస్ లు బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్లిపోయాయి, అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ తహసీల్దార్లను ప్రశ్నించారు.. బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్ళిన తహశీల్దార్ల మీద చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జేసీ ని ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్ష చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్దకడబూరు, దేవనకొండ, చిప్పగిరి, పత్తికొండ తహసిల్దార్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్ ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు వెంటనే భూమిని గుర్తించి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎంఎస్ఎంఈ సర్వే ను ఈ ఈవారం ఆఖరిలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఇంకా 33000 సర్వే కి సంబంధించి పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని,ఆలూరు, సి.బెలగల్, దేవనకొండ, గోనెగుండ్ల , గూడూరు మున్సిపాలిటీ, కోసిగి, కౌతాళం, కర్నూలు రూరల్ కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎక్కువ సంఖ్యలో పెండింగ్ ఉన్నాయని, సీరియస్గా తీసుకొని ఈ వారం ఆఖరిలోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మూడు నెలల నుంచి చెప్తున్నా, సర్వేను పూర్తి చేయలేదని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపీడీవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు..వీరి నుండి వివరణ కోరాలని జెడ్పి సీఈఓ ను ఆదేశించారు. జిల్లాలో 0 నుండి 6 ఏళ్ళ పిల్లల ఆధార్ ఎన్రోల్మెంట్ లో చాలా వెనుకబడి ఉన్నామని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. జీరో నుండి 6 ఏళ్ల పిల్లలకు ఎంతమంది కి ఆధార్లు ఉన్నాయో తేల్చాలని, ఆధార్ లేని వారికి బర్త్ సర్టిఫికెట్లు తీసుకొని, అప్డేట్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల వారీగా యాక్షన్ ప్లాంట్ రూపొందించుకుని ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి, ఎంపీడీవో లను ఆదేశించారు. పి 4 సర్వే లో మంత్రాలయం, కౌతాళం, నందవరం మండలాలు వెనుకబడి ఉన్నాయని, త్వరితగతిన సర్వే ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..16 మండలాలు 90 శాతం పైన, మిగిలిన 7 మండలాలు 80 శాతం పైన సర్వే పూర్తి చేశాయని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జడ్పి సీఈఓ నాసర రెడ్డి, సబ్ కలెక్టర్ , ఆర్డీవో లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి

నియమ నిబంధనల ప్రకారం రైతులకు ఇబ్బందులు కలగకుండా
రీ సర్వే పక్కాగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



కర్నూలు, మార్చి 04 (శ్రీచక్ర): రెవెన్యూశాఖకు సంబంధించి వచ్చే అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి సంబంధించి వెల్దుర్తి మండలంలో మాత్రం సర్వే కి సంబంధించిన అర్జీల పరిష్కారం గడువు దాటడం తో కలెక్టర్ సర్వేయర్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.. సర్వేయర్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, సంజాయిషీ అడగాలని కలెక్టర్ కర్నూలు ఆర్ డి ఓ ను ఆదేశించారు. రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సులకి సంబంధించిన వివరాలు గ్రామాల వారీగా లేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. నివేదికలను సక్రమంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సర్వీస్ లకి సంబంధించి ఇంటిగ్రేటెడ్ సర్వీస్ లకు సంబంధించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లో 85 గడువు దాటి ఉన్నాయని, ఈ అంశం పై సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను, ఫోన్ ద్వారా డిఆర్వో ను ఆదేశించారు.పీజీఆర్ఎస్ కి సంబంధించి ఒక అర్జీ విలేజ్ సర్వేయర్ లాగిన్ లో చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉండడం గమనించి వెంటనే ఆ విలేజ్ సర్వేయర్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కి సంబంధించి అర్జీల వివరాలపై వీఆర్వో లకు పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.వెల్దుర్తి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామంలో రీ సర్వే పనులు ఏ విధంగా జరుగుతున్నాయి? గ్రౌండ్ ట్రూతింగ్ పనులు మొదలు పెట్టారా? రోజుకి ఎన్ని ఎకరాలు రీ సర్వే చేస్తున్నారు? ఎన్ని రోవర్లు ఉన్నాయి?ఎన్ని టీమ్ లు ఉన్నాయి? గ్రౌండ్ వ్యాలిడేషన్ కి ఎంత సమయం పడుతోంది? రీ సర్వే సమయంలో రైతులకు ముందుగానే నోటీసులు ఇస్తున్నారా?? అనే విషయాలను కలెక్టర్ తహశీల్దార్, మండల సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కార్యాలయ సిబ్బంది గదులను పరిశీలిస్తూ ఎంతమంది వీఆర్వోలు ఉన్నారు? కార్యాలయంలో సిబ్బంది ఎంతమంది ఉన్నారు అని కలెక్టర్ తహశీల్దార్ ను ఆరా తీశారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వద్ద ఉన్న మ్యూటేషన్ రికార్డ్స్ ను పరిశీలిస్తూ, ప్రతి మ్యూటేషన్ కు పక్కగా ఫైళ్లు నిర్వహించాలని,పి జి ఆర్ ఎస్ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్‌నినీ నమోదు చేసుకోవాలని, రికార్డ్స్ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మండల తహసిల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీవో సుహాసిని, తదితరులు ఉన్నారు.

## ఎస్సై శివాంజల్ సేవలు మరువలేనివి -హనుమాపురం గ్రామ ప్రజలు

మంత్రాలయం, మార్చి 4, ( శ్రీచక్ర) :-ఎస్సై శివాంజల్ సేవలు మరువలేనివని హనుమాపురం గ్రామ ప్రజలు కొనియాడారు. మంగళవారం స్థానిక పోలీస్టేషన్ లో ఎస్సై ను కలిసిన వారు శాలువతో పూల మాల వేసి సత్కరించారు. గతంలో పెద్దకడబూరు మండలంలో ఎస్సై గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన మండల ప్రజల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం మంత్రాలయంలో విధులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాపురం గ్రామానికి చెందిన ఈరన్న ,వెంకటేశు ,వీరేశ్, ఉసేని ,బంగారయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం మాట్లాడుతున్న కోట ఎంపిడిఓ గోపి



కోట మార్చి 4 (శ్రీచక్ర) : మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు ముందుస్తు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో గోపి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం పంచాయతీలో ఎంపిడిఓ గోపి, పంచాయతీ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ త్రాగునీటి కుళాయిలును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్య ఉన్న గ్రామంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం తో పాటు ప్రత్యామ్నాయంగా నీటి సరఫరాకు ఇబ్బందికరంగా ఉండే చోట్ల ట్యాంకర్లను వినియోగించుకునే విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకు నే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా పంచాయతీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గ్రామంలో చెత్త సేకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దీంతోపాటుగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిరోజు నీరు నిల్వ ఉండే చోట క్లోరినేషన్ చేయాలని, అదేవిధంగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా పంచాయతీ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు.

## కొత్తపట్నంలో 6 వ తేది గ్రామసభ ఏర్పాటు కోట తహసీల్దార్ కటారి.జయ జయ రావు వెల్లడి



కోట మార్చి 4 (శ్రీచక్ర): కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీలో 6 వ తేది గురువారం మధ్యాహ్నం 1 గంటకు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసీల్దార్ కటారి.జయ జయ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విలేఖర్లతో కే.జె జె రావు మాట్లాడుతూ చెన్నై బెంగళూరు ఆంధ్ర ప్రదేశ్ కారిడార్( సిబిఐసి )ప్రాజెక్టులో భాగమైన ప్రభుత్వ భూముల నందు సాగులో ఉన్న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబర్ 43 ప్రకారం నష్టపరిహారం మంజూరు చేయుచున్న కార్యక్రమంలో భాగంగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించబడుతుందని అన్నారు. అదేవిధంగా గ్రామసభనందు ఆమోదం పొంది ఉన్న కొత్తపట్నం గ్రామ లబ్ధిదారుల జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. అయితే లబ్ధిదారుల జాబితా నందు పేర్ల సవరణలు,విస్తీర్ణం సవరణలు ఏమైనా అభ్యంతరాలు ఉన్న యడల ఏడు రోజుల లోపు గూడూరు సబ్ కలెక్టర్ కు రాతపూర్వకంగా ఆధారాలతో సహా అర్జీ రూపంలో తెలియజేయాలన్నారు. ఈ విషయాన్ని కొత్తపట్నం రైతులందరు పరిశీలించాలన్నారు.

## రాఘవేంద్రుని నామస్మరణతో పులకించిన మంత్రాలయం




మంత్రాలయం మార్చి 4(శ్రీచక్ర) :ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని నామస్మరణతో భక్తులకు వీనులవిందు కలింగించాయి. మంగళవారం భజనమండలి బృందం ఆలపించిన రాఘవేంద్రస్వామి భక్తిగీతాలు ఆకట్టున్నాయి. గురువైభవోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శ్రీ గురుసార్వభౌమ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక భజన నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న భజనమండలికి చెందిన దాదాపు 2,000 మంది సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు. శ్రీ న్యాయసుధా పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వ్యాసరాజ మఠం పీఠాధిపతులు శ్రీ విద్యా విజయతీర్థులు బళ్లారి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇ.తుకారాం బెంగళూరులోని పూర్ణ ప్రజ్ఞా విద్యాపీఠానికి చెందిన శ్రీ విద్వాన్ యు. కేశవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# కుష్టువ్యాధి గ్రస్తులకు దుప్పట్లు పంపిణీ





రామచంద్రపురం, మార్చి 4(శ్రీచక్ర) :స్పర్శ కార్యక్రమంలో భాగంగా మహాత్మగాంధీ వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం రామచంద్రపురంలో గల శ్రీప్రసన్న విగ్నేశ్వర ఫంక్షన్ హాల్ నందు జిల్లా పారామెడికల్ అధికారి మాధవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన కుష్టువ్యాధి గ్రస్తులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్న విగ్నేశ్వర గ్రూప్ సంస్థల అధినేత సత్తి వెంకటరెడ్డి 50 మంది కుష్టి వ్యాధి గ్రస్తులకు దుప్పట్లు,ప్లేట్లు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ విచ్చేసి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వెంకట రెడ్డి ఎందరికో ఆదర్శనీయుడని అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది సేవా దృక్పథంతో కుష్టి వ్యాధి గ్రస్తులకు విరివిగా సేవలు అందించాలని ఆయన కోరారు. మరో ముఖ్య అతిథి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని అన్నారు. ఎక్స్ ఏపీ స్టేట్ ఇరిగేషన్ రిసోర్స్ పర్సన్ కొవ్వూరు త్రినాధ్ రెడ్డి మాట్లాడుతూ మల్టీ డ్రగ్ తెరపి వచ్చిన తర్వాత వ్యాధి తీవ్రత గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రసన్న విగ్నేశ్వర గ్రూప్ అధినేత సత్తి వెంకట్ రెడ్డి ఎందరికో ఆదర్శనియులని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి, మేడపాటి శ్రీధర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి చిక్కాల సూర్యారావు,రిటైర్డ్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ బక్కి రవీంద్ర,విశ్రాంత డిప్యూటీ పారా మెడికల్ అధికారి గొల్లపల్లి కృష్ణ,రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ బి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టబద్రుల తీర్పు చారిత్రాత్మకం...!

**ఇది సమిష్టి విజయం.. ఇదే స్ఫూర్తి కొనసాగిద్దాం.**
**ఎన్డీఏ కూటమి పాలన పట్ల అన్ని వర్గాల్లో సంతృప్తి**
**పేరాబత్తుల గెలుపుతో రామచంద్రపురంలో మెగా విజయోత్సవ సంబరాలు మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం.**







రామచంద్రపురం, మార్చి 4( శ్రీచక్ర)ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో రామచంద్రపురంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రాజగోపాల్ సెంటర్లో ఆనందోత్సవాల మధ్య విజయోత్సవ సంబరాలు చేసి, కేకును కోసి,పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి అలుపెరగని కృషి చేసిన మంత్రి సుభాష్ కు, ఎంపీ,ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యావంతులైన పట్టభద్రులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం చూసి కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని ప్రశంసించారు. అటు ఉమ్మడి కృష్ణ -గుంటూరు లోనూ,ఇటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోనూ కూటమి అభ్యర్థుల భారీ విజయం చారిత్రాత్మకమన్నారు. ఈ విజయం పట్టభద్రులదేనని, రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ కు భారీ మెజార్టీ అందించి విద్యావంతులంతా కూటమి ప్రభుత్వ పక్షాన ఉన్నారని మరోసారి రుజువు చేశారన్నారు. సమర్థుడైన పేరాబత్తులను మండలికి ఎమ్మెల్సీగా ఎన్నిక చేసి కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసిన పట్టభద్రులకు, గెలుపుకు కృషి చేసిన కూటమి నాయకులకు సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబులు మాట్లాడుతూ ఇది సమిష్టి విజయమని ఇదే స్ఫూర్తిని రానున్న స్థానిక ఎన్నికల్లోను ఐక్యంగా కొనసాగిద్దామన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషిచేసిన మంత్రి సుభాష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో 15 లక్షలు మద్యం ధ్వంసం ...!










రామచంద్రపురం, మార్చి 4(శ్రీచక్ర) రామచంద్రపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 15 లక్షల రూపాయల విలువ కలిగిన రామచంద్రపురం పట్టణం స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఎక్సైజ్ సూపర్నెంట్ , రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ ,రెవెన్యూ అధికారుల సమక్షంలో రోడ్డు రోలర్తో తొక్కించి మద్యాన్ని ధ్వంసం చేశారు . ఇందులో భాగంగా ఐడియల్ 351 లీటర్లు ఎన్డిపిఎల్ 511.85 ఐడియల్ 1809 లీటర్లు వెరసి 15 లక్షల రూపాయల విలువ కలిగిన మద్యాన్ని ధ్వంసం చేశారు . ఈ కార్యక్రమంలో మండపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ దొర రాజు , రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు , ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ ,పామర్రు ఎస్సై జానీ భాష ,మండపేట ఎస్సై సురేష్ బాబు ,పోలీస్,ఎక్సైజ్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వీరుడు, కమ్యూనిస్టు యోధుడు, నాజీల బూజు దులిపిన నాయకుడు జోసెఫ్ స్టాలిన్ -నేడు ఆయన వర్ధంతి



హద్దులు దాటిన అత్యంత సామ్రాజ్యవాద కాంక్ష కలిగి ప్రపంచానికి ఒక శత్రువు గా మారిన హిట్లర్ ని రష్యా భూభాగం నుండి తరిమి కొట్టి స్టాలిన్ అంటే భయంతో ఆత్మహత్య చేసుకొని మరణించేలా చేసిన మహావీరుడు స్టాలిన్. నేడు సామ్రాజ్యవాదం ఉగ్రవాదం రూపంలో మన దేశాన్ని చుట్టుముడుతున్న అప్పుడు, అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశం ప్రపంచం పై పెత్తనం కొరకు వివిధ దేశాల పై దాడులకు ఎగబడుతున్న అప్పుడు మన దేశంలో ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా మారాల్సి వస్తున్నప్పుడు స్టాలిన్ లాంటి మహా వీరుల చరిత్రను దేశాంతర బాహ్య శత్రువులను మట్టికరిపించిన తీరును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అది మాత్రమే కాదు ఒక సామాన్య చెప్పులు కుట్టేవాడి కడుపులో పుట్టిన స్టాలిన్ 12 ఏళ్ల పాటు సోవియట్ రష్యాను పాలించడం, ప్రపంచంలో అగ్ర దేశంగా నిలబెట్టడం వంటి పరిణామాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, ఎంతో ఉత్తేజకరం. స్టాలిన్ 18 డిసెంబర్ 1878లో జార్జియా లో జన్మించారు. ఈయన పూర్తి పేరు జోసఫ్ వవిస్సారి నోవిక్ స్టాలిన్. ఈయన 9 ఏళ్ల ప్రాయంలో పాఠశాలలో చేరారు. 1888 నుండి 1894 వరకు పాఠశాల విద్యను అభ్యసించారు. స్టాలిన్ 15 ఏళ్ల వయసులో రష్యన్ జాతీయ వ్యామోహాన్ని బోధించే బోధనా ఆలయంలో చేరాడు. అక్కని పద్ధతులు చాలా కఠినతరంగా ఉండేవి నిషిద్ధ గ్రంథాలు చదివిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వారు. అయినప్పటికీ స్టాలిన్ నిషిద్ధ గ్రంథాలను అభ్యసించేవాడు. మార్క్స్ గ్రంధానికి ఆకర్షితుడయ్యాడు. ఆ ప్రభావంతో ఒక రహస్య సోషలిస్టు సంస్థలో చేరాడు. రైల్వే కార్మికులను సంఘటిత పరిచేందుకు తోడ్పడ్డాడు దానితో 1899లో బోధనఆలయం నుండి బహిష్కరించబడ్డారు. స్టాలిన్ ఒక మార్క్సిస్టు గా మారటం లో ఆ బోధనాలయం కఠిన ప్రవర్తన ప్రభావం చూపింది. స్టాలిన్ యొక్క తెగువకు తోటి కామ్రేడ్స్ స్టాలిన్ నామకరణం చేశారు. 1904లో ఏక్తారిన స్వానిడ్జ్ నో వివాహమాడాడు అని అనారోగ్య కారణంగా మూడేళ్ల అనంతరం మరణించింది. 1917వ సంవత్సరంలో సోషలిస్టు విప్లవం అనంతరం రెండుసార్లు మినిస్టర్ గా సేవలందించారు. 1917 నుండి 23 వా సంవత్సరం వరకు జాతులు కమిషార్ గా 1919 నుండి 1923 వ సంవత్సరం వరకు కార్మికులు మరియు రైతుల పరిశీలకులుగా పని చేశారు. 1922 నుండి 1953 వ సంవత్సరం వరకు అనగా తుది శ్వాస విడిచే వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా అనగా 31 సంవత్సరాలు చేశారు. ప్రధాన నిర్ణయ అధికారం గల పొలిట్బ్యూరోలో కొనసాగారు. 1941 నుండి ఆంధ్ర 53 వ సంవత్సరం వరకు సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు పరిపాలించిన జార్ చక్రవర్తుల ఆర్థికంగా వెనుకబాటు పట్టేలా చేశారు, వస్తు సంపద నశించి పోయింది, లేదు విద్యా వైద్యం అందుబాటులో లేదు, పరిశ్రమ లు లేమి, నైపుణ్యంగల కార్మికులు లేరు, రవాణా సౌకర్యాలు పూర్తి స్థాయిలో లేవు ఇంతటి క్లిష్ట పరిస్థితుల నుండి మెరుగైన రష్యాను తీర్చిదిద్దటంలో లెనిన్ పాత్ర కీలకంగా ఉంది అయినప్పటికీ 1924వ సంవత్సరం లెనిన్ మరణంతో రష్యా కష్ట పరిస్థితిలో నెట్టివేయబడింది. అటువంటి సందర్భంలో స్టాలిన్ లెనిన్ శవాన్ని భద్రపరచి దాన్ని చూపిస్తూ ప్రజలని అభివృద్ధివైపు ప్రేరేపిస్తూ పాలన ప్రారంభించాడు. స్టాలిన్ దేశాధినేత అయిన అనంతరం మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాన్ని ప్రజల ముందు ఉంచాడు, సాహిత్యాన్ని విస్తృత పరచారు, బో లీషి వీక్ పార్టీచరిత్ర ను విశ్వవ్యాపితం చేశాడు. గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ప్రజల మధ్యన ఉంచారు. సోషలిజం సిద్ధాంతాన్ని విస్తృత పరచడం లో స్టాలిన్ పాత్ర కీలకమైనది. లెనిన్ యొక్క నూతన ఆర్థిక కార్యకలాపాలను కొనసాగించుటకు స్టాలిన్ పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రయత్నం చేశాడు. మొదటి పంచవర్ష ప్రణాళికను 1928వ సంవత్సరంలో ప్రారంభించి 1933 వరకు కొనసాగించాడు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యంగా పారిశ్రామికరణ పై దృష్టిసారించాడు. ఇనుము, బొగ్గు, పెట్రోలియం, ఉక్కు కర్మాగారాలు, ట్రాక్టర్లు, యంత్రాలు, విద్యుత్ శక్తి, ఆనకట్టల నిర్మాణం వంటి వాటి పై దృష్టిసారించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక 1933 వ సంవత్సరం నుండి ముద్దు 38 వ సంవత్సరం వరకు కొనసాగింది టీవీలో పారిశ్రామికీకరణ కొనసాగిస్తూ నిత్యవసర వస్తువులు ఉత్పత్తి అంతర్ రవాణా సౌకర్యాలు పరిచాడు. 1938 వ సంవత్సరం లో మూడవ పంచ వర్ష ప్రణాళిక లో సాంకేతిక అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. సహజ వనరుల వినియోగం వ్యవసాయ వృద్ధి కూడా ముఖ్యమైన వాటి గా పరిగణించాడు.

# ఏపీలో రివేంజ్ పాలిటిక్స్

విజయవాడ, మార్చి4,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలు చూడలేదు. ఇప్పుడు కొత్త తరహా పాలిటిక్స్ ను చూస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ, విపక్షాలను కేసులతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇక ఇది సంప్రదాయంగా కొనసాగే అవకాశముంది. పార్టీ నాయకత్వాలు ఊరుకున్నా, క్యాడర్ మాత్రం ఊరుకునేట్లు కనిపించడం లేదు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నుంచి పార్టీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి నేతలను అరెస్ట్ చేసి జైల్లోకి పంపారు. ఇక క్యాడర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. అనేక అక్రమ కేసులు 2019 నుంచి 2024 మధ్య కాలంలో నమోదయ్యాయి.ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. వారు మాత్రం ఎందుకు ఊరుకుంటారు. చట్ట ప్రకారం అరెస్ట్ లు చేస్తామని చెబుతున్నప్పటికీ రివెంజ్ మాత్రం తప్పదన్న సూచనలు కూటమి ప్రభుత్వం బలంగా వినిపిస్తుంది. వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను కలవరపెడుతున్నాయి. అయితే అరెస్ట్ లకు నాడు టీడీపీ కానీ, నేడు వైసీపీ నేతలు కాని భయపడటం లేదు. ఇప్పటికే నందిగం సురేశ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిలు అరెస్టయ్యారు. వరస కేసులు నమోదు అవతుండటంతో ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారోనన్న టెన్షన్ ఉన్నప్పటికీ వైసీపీ నేతలు మానసికంగా తమ అరెస్ట్ తప్పదని సిద్ధమయినట్లే కనిపిస్తుంది.ఇటు టీడీపీ, వైసీపీ క్యాడర్ మాత్రం తగ్గడం లేదు. అరెస్ట్ చేయాల్సిందేనంటూ వత్తిడి తెస్తున్నారు. తమను ఇబ్బంది పెట్టిన వారిని వదలొద్దంటూ టీడీపీ సోషల్ మీడియాలో క్యాడర్ హెచ్చరికలు జారీ చేస్తుంది. పలానా వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో చెప్పాలంటూ నేరుగా ప్రశ్నిస్తూ పార్టీ అధినాయకత్వానికే సవాళ్లు విసురుతుంది. అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్నా ఇంకా అరెస్ట్ చేయకపోవడమేంటని నిలదీస్తున్నారు. పేర్లు పెట్టి మరీ వారిని అరెస్ట్ చేయాలని, వారు అధికారంలో ఉండగా ఏలా మాట్లాడారో ఆ వీడియోలను తమ సోషల్ మీడియా అకౌంట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై కూడా వత్తిడి పెరుగుతందనే చెప్పాలి.ఇక వైసీపీ క్యాడర్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. కానివ్వండి.. అరెస్ట్ చేయండి.. మేం సిద్ధం.. తాము అధికారంలోకి రాగానే మీరు కూడా లోపలికి వెళ్లాల్సి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు. తాము కూడా బ్లూ బుక్ ను మెయిన్ టెయిన్ చేస్తున్నామని, అందరి పేర్లను నోట్ చేసుకుంటున్నామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులను చూసి వైసీపీ అధినేత జగన్ కూడా తన దైన శైలిలో స్పందించారు. ఎవరినీ వదిలిపెట్టబోనని జగన్ పదే పదే హెచ్చరిస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టబోమని, కొట్టారు తీసుకున్నామని, తిరిగి ఇవ్వడంగ్యారంటీ అని ప్రకటిస్తున్నారు. దీంతో ఎవరు అధికారంలోకి వచ్చినా మరొకరు జైలులోకి వెళ్లక తప్పని పరిస్థితి ఏపీలో నెలకొంది.

# ప్రభుత్వ ప్రచారానికి ప్రైవేట్ ఏజెన్సీలు

విజయవాడ, మార్చి 4, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించనుంది. అందుకోసం ఏజెన్సీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 11వ తేదీన తుది గడువుగా నిర్ణయించింది. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల్లో ఒక దాన్ని ఎంపిక చేయనుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ప్రచారం చేసేందుకు సమర్ధవంతమైన ప్రైవేట్ ఏజెన్సీని నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఎంపిక కోసం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుకు మార్చి 11వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకోవాల్సిన ఏజెన్సీలకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది.ఆసక్తిగల ఏజెన్సీలు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున గత మూడేళ్లు టర్నోవర్ కలిగి ఉండాలి. అలాగే కనీసం 100 మంది జర్నలిజం, మీడియాలో నిష్ణాతులైన ఉద్యోగులు ఉండాలనే నిబంధనలు విధించింది. వీటితో పాటు సమాచార శాఖ అధికారులు పలు నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలకు సరిపోయిన ఏజెన్సీలు మాత్రమే ప్రభుత్వానికి ప్రచారం చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ నిబంధనలు లేకపోతే, అటువంటి ఏజెన్సీలు తిరస్కరణకు గురవుతాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అయితే జనవరిలోనే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేసినప్పటికీ, పరిపాలన పరమైన అంశాల్లో సరవణలు చేసి మళ్లీ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఎంపికైన ఏజెన్సీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. సంప్రదాయ మీడియాతో పాటు దురదర్శన్, రేడియో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు ఇతర ప్రముఖ భాషల్లోనూ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ పాలన, అభివృద్ధిపై కథనాలను ఆయా మీడియాల్లో వచ్చేలా చూడాలి.మీడియా కవరేజ్, ట్రాకింగ్, విశ్లేషణ చేయడంతో పాటు వివిధ శాఖలకు చెందిన వార్తలను మీడియా సంస్థలకు తెలియజేయాల్సి ఉంటుంది. అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మీడియా ప్రముఖులతో ట్రిప్‌లను నిర్వహించాలి. సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల ఇంటర్వ్యూలు ప్రముఖ వార్తా పత్రికలు, టీవీలు, ఎఫ్ఎం రేడియో చానళ్లలో వచ్చేలా చూడాలి. దేశ, విదేశాల్లోని మీడియా రంగ ముఖ్యులతో ప్రభుత్వ సమావేశాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ సానుకూల, ప్రతికూలతలపై ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా వ్యూహాలను సిఫార్సు చేయాల్సి ఉంటుంది.

# పడవ బోల్తా ఘటనలో ఇద్దరి మృతి..మరోకరు గల్లంతు

రాజమహేంద్రవరం,గోదావరి పుష్కర్ ఘాట్ వద్ద అదుపుతప్పి పడవ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదంలో రాజు, అన్నవరం అనే ఇద్దరి వ్యక్తుల మృతదేహాలను నదిలో సహాయ సిబ్బంది గుర్తించారు. ఇంకో వ్యక్తి ఆచూకీ కోసం సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 20 మంది లంకకు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు.

# పోసానిపై 20కు పైగా కేసులు




విజయవాడ, మార్చి 4, సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పద్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది.గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను

## స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి

దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైళ్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటికే పద్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట.మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూర్ఖుడు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

# రుషికొండకు బ్లూ ఫ్లాగ్... కథేంటీ

విశాఖపట్టణం, మార్చి 4,విశాఖలోని రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. నిర్వహణపై ఫిర్యాదులు రావడంతో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును రద్దు చేసింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిఖపట్నంలోని రుషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును కోల్పోయింది. డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్.ఈ.ఈ) సంస్థ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసింది. రుషికొండ బీచ్ నిర్వహణ అధ్వానంగా ఉందని ఎఫ్.ఈ.ఈకి ఫిర్యాదులు వచ్చాయి.



ఈ నేపథ్యంలో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేస్తూ చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించటం, నడక దారి ధ్వంసం అవ్వటం వంటి కారణాల వల్ల బ్లూ ఫ్లాగ్ ట్యాగ్‌ను తొలగించారు.రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి..బీచ్ నిర్వహణను ప్రైవేటు సంస్థ గాలికొదిలేయడం, పర్యాటక శాఖ అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగానే ఇది జరిగింది..ఈ సర్టిఫికెట్ ఉపసంహరణ తాత్కాలికమేనని, భద్రతా ఆడిట్ తర్వాత బ్లూఫ్లాగ్‌ను పునరుద్ధరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు..రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ ఉపసంహరణపై.. ఏపీ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ వివాదంపై ఏపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేయలేదు.. తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించారని స్పష్టం చేసింది. సేఫ్టీ ప్రోటోకాల్స్ అప్‌డేట్ చేయాలని.. బ్లూఫ్లాగ్ ఫౌండేషన్ సూచించింది. 2 రోజుల్లో ఆడిట్ తర్వాత పునరుద్ధరిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.రుషికొండ బీచ్ వైజాగ్ రైల్వే స్టేషన్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. పర్యాటకులను, స్థానికులను బాగా ఆకర్షిస్తుంది. ఈ బీచ్‌ను 'జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్' అని కూడా పిలుస్తారు. భారతదేశ బ్లూ ఫ్లాగ్ బీచ్ మిషన్ నుండి రుషికొండ బీచ్‌కు ఎకో లేబుల్ 'బ్లూ ఫ్లాగ్' వచ్చింది. దాంతో ఈ బీచ్‌కు ఇప్పుడు గ్లోబల్ పర్యాటకం మ్యాప్‌లో స్థానం లభించింది..బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ వల్ల.. ఆయా ప్రదేశాల ప్రతిష్ట పెరుగుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌ల వద్ద భద్రతా చర్యలను పెంపొందిస్తాయి. లైఫ్ గార్డ్స్, ప్రథమ చికిత్స సౌకర్యాలు వంటివి అందుబాటులో ఉంటాయి.ఈ ట్యాగ్ వల్ల నీటి నాణ్యతను కాపాడతారు. నీటి నాణ్యతను పరీక్షించి పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా చూస్తారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌లు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ప్రోత్సహిస్తాయి.

# ఇక హైదరాబాద్ టూ శ్రీ శైలం... హ్యాపీ జర్నీ

కర్నూలు, మార్చి 4, తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ప్రాజెక్ట్ వివరాలు..

హైదరాబాద్ టు శ్రీశైలం రోడ్ వయా నల్లమల ఫారెస్ట్

మొత్తం 62 కిలోమీటర్ల మేర అభయారణ్యంలో 30 అడుగుల ఎత్తులో ఈ కారిడార్ నిర్మించనున్నారు.

ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం వరకు కారిడార్ వెళ్తుంది.

శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో ప్రత్యేక ఆకర్షణగా ఐకానిక్ వంతెనను కూడా నిర్మించనున్నారు.

ప్రాజెక్టు నిర్మాణానికి 370 ఎకరాల భూమి అవసరం.

వన్యప్రాణులకు ఇబ్బందులు లేకుండా.. వృక్ష సంపదకు నష్టం కలుగకుండా భూసేకరణకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయి.. అందుబాటులోకి వస్తే.. ప్రయాణ ఇబ్బందులు దూరం

ప్రస్తుతం రాత్రి వేళల్లో అభయారణ్యంలో వాహనాలపై నిషేధం ఉంది. 30 అడుగుల ఎత్తులో ఉండే కారిడార్ వల్ల.. ఆ నిషేధాన్ని ఎత్తివేయవచ్చు.

30 అడుగుల ఎత్తులో కారిడార్ ఉండడం వల్ల.. వన్యప్రాణులకు రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కలుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాంతం రవాణా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

# అమరావతికి వైసీపీ జై...



విజయవాడ, మార్చి 4, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మూడు రాజధానుల నినాదం. ఈ నినాదంతోనే ఎన్నికలకు వెళ్లిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఈ నినాదం వల్లనే ఓడిపోయామని వారు అంగీకరించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏకైక రాజధాని.. అది కూడా అమరావతి అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లింది. ఘన విజయం సాధించింది. వచ్చే ఐదేళ్లలో అమరావతికి ఓ రూపు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో వైసీపీ విధానం ఏమిటన్నదానిపై ఆసక్తి ఏర్పడింది. మార్చుకుంటారా ... మూడు రాజధానులకే కట్టుబడి ఉంటారా అని చర్చించుకోవడం ప్రారంభించారు. ఈ సమయంలో మాజీ మంత్రి బొత్స కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో రాజధాని అంశంపై దుమారం రేగిన తర్వాత బొత్స సత్యనారాయణ ఇద తరహాలో బయట మాట్లాడారు. మూడు రాజదానుల విధానానికే కట్టుబడి ఉన్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బొత్స సూటిగా సమాధానం ఇవ్వలేదు. మూడు రాజధానుల విధానం అనేది అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయం అన్నారు. ఇప్పుడు మళ్లీ తమపార్టీ మూడు రాజధానులకే కట్టుబడి ఉందా లేదా అన్నది తాము పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బొత్స సత్యనారాయణ .. కొద్ది రోజుల కిందట తమ విధానం మూడు రాజధానులేనని చెప్పారు. అయితే ఇప్పుడు ఆ విధానానికి కాలం చెల్లిందని.. మళ్లీ పార్టీలో చర్చిస్తామన్నారువైసీపీ 2019 ఎన్నికలకు ముందు రాజధానిని మార్చబోమని ప్రజలకు హామీ ఇచ్చింది. ఎన్నికలు అయ్యాక మూడు రాజధానులు అని చెప్పి విశాఖకు పాలనను తీసుకెళ్లాలని అనుకున్నారు. కానీ ఐదేళ్ల కాలంలో ఆ పని చేయలేకపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో వివాదాలు వచ్చాయి. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని ఇంకా అద్భుతంగా నిర్మిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చారన్న విమర్శలు వచ్చాయి. అసెంబ్లీలో అమరావతిని ఏకగ్రీవంగా ఆమోదించి కూడా జగన్ .. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులని మార్చారని విమర్శలు వచ్చాయి. అయితే వైసీపీ మాత్రం ముందుకే వెళ్లింది. జ్యూడిషియల్ క్యాపిటల్ గా ప్రకటించిన కర్నూలులోనూ... ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటించిన విశాఖలోనూ వైసీపీకి ఒక్క సీటు కూడా రాలేదు. దాంతో ప్రజలకు ఆ నినాదం నచ్చలేదని అర్థమైంది. అయితే వైసీపీ ఎన్నికల తర్వాత మూడు రాజధానుల నినాదం ఎత్తడం లేదు. సమయంలో అమరావతికి కూడా వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. మద్దతుగా కూడా మాట్లాడటం లేదు. ఈ క్రమంలో బొత్స వ్యాఖ్యల ప్రకారం పార్టీలో చర్చించి అమరావతిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# నేటి నుండే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**-ఐదు నిమిషాల ఆలస్యం వరకూ అనుమతి**

**-సీసీ కెమెరాల నిఘూలో జరుగనున్న పరీక్షలు**

**-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

మంథని,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండీ ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు. మంథని లోని ప్రభుత్వ బాలికలు, బాలుర కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీ సీ కెమెరాల నిఘూలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల సమాచారాన్ని తెలిపే క్యు అర్ కోడ్ ను హాల్ టికెట్ల పై ముద్రించారు.విద్యార్థులు సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. బాలికల కళాశాలలో 197 మంది, బాలుర కళాశాలలో 190 మంది, మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నుండి 110 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## 'భారత్ - పాక్ తర్వాత ఇదే అసలైన మజానిస్తుంది' - స్టార్ క్రికెటర్ భార్య

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆసీస్ - భారత్ మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ గెలిచి ఫైనలిస్ట్ కు చేరుకోవాలని భారత క్రికెట్ అభిమానులంతా బలంగా ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర



జడేజా భార్య రివాబా జడేజా కూడా భారత జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పింది. ఆస్ట్రేలియాపై భారత్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసింది.కచ్చితంగా గెలుస్తాం.. ”కచ్చితంగా ఈ సెమీఫైనల్ మ్యాచ్ గెలవబోతున్నాం. భారత్ - పాక్ మ్యాచ్ తర్వాత క్రికెట్ లో ఆసక్తికరమైన పోరు భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఉంటుంది. గత కొన్నేళు గా భారత్ - ఆసీస్ మధ్య పోరు ఎంత థ్రిల్లింగ్ గా ఉంటున్నాయో చూస్తూనే ఉన్నాం. అయినా నేనొక్కదాన్నే కాదు, భారత క్రికెట్ ఫ్యాన్స్ అందరూ ఈ సెమీఫైనల్ ను అధిగమిస్తాం అనే ధీమాతోనే ఉన్నారు. నా తరఫున, ఈ ప్రపంచంలోని క్రికెట్ ఫ్యాన్స్ అందరూ తరఫున టీమిండియాకు ఆల్ ది బెస్ట్.” అని రివాబా జడేజా చెప్పుకొచ్చింది. ఈ సెమీ ఫైనల్ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరగనుంది. అయితే దుబాయ్ పిచ్ స్పిన్‌కు సహకరిస్తున్న నేపథ్యంలో న్యూజిలాండ్‌కు అప్లై చేసిన ఫార్ములానే ఈ సెమీస్ మ్యాచ్ కు ఉపయోగించాలని మాజీలు సూచిస్తున్నారు. కివీస్ మ్యాచ్ లో నలుగురు స్పిన్నర్లతో ఆడి ఘన విజయం సాధించింది భారత్. అందుకే ఇప్పుడు ఆసీస్ మ్యాచ్ లోనూ నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని అంటున్నారు.

## కుల్దీప్ యాదవ్‌ను తిట్టిన రోహిత్, కోహ్లీ!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న సెమీఫైనల్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సహనం కోల్పోయారు. టీమిండియా సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌పై నోరు పారేసుకున్నారు. రాయలేని పదాలతో బండ బూతులు తిట్టారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.అసలేం జరిగిందంటే..?ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సందర్భంగా కుల్దీప్ యాదవ్ వేసిన 32వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని స్మిత్ డీప్ మిడ్ వికెట్



దిశగా ఆడి సింగిల్ తీసాడు. అక్కడే ఫీల్డింగ్ చేసిన కోహ్లీ వేగంగా బంతిని అందుకొని కుల్దీప్ వైపు త్రో వేసాడు. అయితే ఈ బంతిని అందుకోకుండా కుల్దీప్ యాదవ్ వదిలేసాడు. బ్యాకప్‌గా రోహిత్ శర్మ ఉండటంతో ఎక్స్‌ట్రా రన్స్ రాలేదు.ఎఔఆ ఝా ంఙూ ాౡఎతిటతినిజీశ్రీ : సెమీఫైనల్‌లో గిల్, జడేజాతో అంపైర్ గొడవ!.. సర్దిచెప్పిన కోహ్లీ,రోహిత్!! “ఎఔఆ ఝా ంఙూ ాౡఎతిటతినిజీశ్రీ : సెమీఫైనల్‌లో గిల్, జడేజాతో అంపైర్ గొడవ!.. సర్దిచెప్పిన కోహ్లీ,రోహిత్!! “కుల్దీప్ బంతి వదిలేయడంపై తీవ్ర ఆగ్రహానికి గురైన కోహ్లీ.. అసభ్య పదజాలంతో తిట్టాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ సైతం కుల్దీప్ యాదవ్‌ను మందలించాడు. ఇద్దరిని పట్టించుకోకుండా.. వెళ్లిన కుల్దీప్ యాదవ్ ఆఖరి బంతిని వేసి ఓవర్‌ను పూర్తి చేశాడు. ఫీల్డింగ్‌లో అలసత్వం కనబర్చడంతోనే కుల్దీప్ యాదవ్‌పై కోహ్లీ, రోహిత్ ఆగ్రహానికి గురయ్యారు. నెటిజన్లు సైతం కుల్దీప్ యాదవ్‌ను ట్రోల్ చేస్తున్నారు.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. ట్రావిస్ హెడ్(39), కూపర్(0), మార్నస్ లబుషేన్(29), జోష్ ఇంగ్లిస్ త్వరగానే ఔటైనా.. స్టీవ్ స్మిత్, అలెక్స్ క్యారీ దూకుడుగా ఆడుతున్నారు.

## మిల్ గయా టీమిండియా 'హెడే'క్ టాబ్లెట్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న సెమీఫైనల్లో టీమిండియా డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌ను త్వరగానే పెవిలియన్ చేర్చింది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆరంభంలోనే కూపర్ కన్నోల్లీ(0) వికెట్‌ను కోల్పోయినా.. ట్రావిస్ హెడ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు.తొలి మూడు ఓవర్లను ఆచితూచి ఆడిన ట్రావిస్ హెడ్.. హార్దిక్ పాండ్యా వేసిన నాలుగో ఓవర్ నుంచి బౌండరీల మోత మోగించాడు. అతనికి లక్ కూడా కలిసి రావడంతో బౌండరీల మోత మోగించాడు. టీమిండియా అంటేనే చెలరేగిపోయే ట్రావిస్ హెడ్ విధ్వంసకర



బ్యాటింగ్‌తో భారత అభిమానులను మరోసారి భయపెట్టాడు.పేసర్లను సునాయసంగా ఆడుతున్న ట్రావిస్ హెడ్‌ను కట్టడి చేసేందుకు రోహిత్ శర్మ.. 6వ ఓవర్‌లోనే స్పిన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ను బరిలోకి దించాడు. అతని బౌలింగ్‌లోనూ ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడటంతో.. రోహిత్ వరుణ్ చక్రవర్తిని త్వరగానే బౌలింగ్‌కు తీసుకొచ్చాడు. బంతి అందుకున్న వెంటనే అతను ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేశాడు.వరుణ్ చక్రవర్తి వేసిన 8వ ఓవర్ తొలి బంతికే ట్రావిస్ హెడ్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. లాంగాఫ్‌లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. దాంతో టీమిండియా ఆటగాళ్లంతా సంతోషంతో ఎగిరి గంతేసారు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్‌తో పాటు డబ్ల్యూటీసీ 2021-23 ఫైనల్లో ట్రావిస్ హెడ్ టీమిండియాకు ఎంత నష్టం చేశాడో అందరికీ తెలుసు. ఈ మ్యాచ్ ముందు కూడా ట్రావిస్ హెడ్‌ను కట్టడి చేస్తేనే టీమిండియాకు విజయం దక్కుతుందని కూడా విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. 'రోహిత్ శర్మ చెత్త కెప్టెన్'.. షామా మహమ్మద్ ట్వీట్‌తో నెట్టింట దుమారం 'రోహిత్ శర్మ చెత్త కెప్టెన్'.. షామా మహమ్మద్ ట్వీట్‌తో నెట్టింట దుమారం “ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేయడంపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. 'మిల్ గయా టీమిండియా 'హెడే'క్ టాబ్లెట్.. టాబ్లేట్ నేమ్ వరుణ్ చక్రవర్తి'అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్(33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39) ఔటైనా.. మార్నస్ లబుషేన్‌తో కలిసి స్టీవ్ స్మిత్ ఆచితూచి ఆడుతున్నాడు. దాంతో ఆసీస్ 19.5 ఓవర్లల్లో 100 పరుగులు పూర్తి చేసింది.

## 'సిరాజ్‌తో నాకు రంకు అంటగట్టారు' - అసలు విషయం బయటపెట్టిన బిగ్‌బాస్ బ్యూటీ

టీమిండియా స్టార్, హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ ఈ మధ్య.. ఆ నటితో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని, ఈ సింగర్‌తో ప్రేమలో ఉన్నాడని తరచుగా వార్తల్లో నిలుస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిగ్‌బాస్ ఫేమ్ మహిరా శర్మతో సిరాజ్ డేటింగ్ చేస్తున్నాడని కథనాలు కనిపించాయి. తాజాగా ఈ



విషయంపై మహిరా శర్మ స్పందంచింది.”చెప్పడానికి ప్రత్యేకంగా మ్యాటర్ ఏమీ లేదు. నేను ఎవరితో డేటింగ్ చేయట్లేదు. అయినా ఫ్యాన్స్ అన్నాక ఎవరితోనైనా మనకు సంబంధాలు అంటకట్టేస్తుంటారు. వాటిని మనం ఆపలేం. నేను పని చేసిన ఇతర యాక్టర్స్ తోనూ లింక్ పెట్టారు. వాళ్లకు నచ్చినట్టు చేస్తారు. అందుకే వాటిని నేను పెద్దగా పట్టించుకోను” అని చెప్పుకొచ్చింది.ఈ రూమర్స్ పై మహిరా శర్మ తల్లి సానియా శర్మ కూడా స్పందించింది. “ఏం మాట్లాడుతున్నారు మీరు. ప్రజలు ఏమైనా అంటారు. ఇప్పుడు నా కూతురు సెలబ్రిటీ. ఇలాంటి రూమర్స్ వస్తూనే ఉంటాయి. వాటిని మనం నమ్మాలా ఏంటి” అని చెప్పింది.కాగా, మహిరా శర్మ 1997లో పుట్టింది. ఆమె ఫ్యామిలీ జుమ్మూ నుంచి ముంబయికి షిఫ్ట్ అయింది. బ్యాచులర్ ఆఫ్ ఆర్ట్స్‌లో డిగ్రీ పూర్తి చేసింది మహిరా శర్మ. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. తారక్ మెహ్తా కా ఉల్టా చెష్మాతో కెరీర్ ప్రారంభించింది. నాగిన్ 3, కుండలి భాగ్య, బెపానహ్ ప్యార్ వంటి టీవీషోలతో కాస్త గుర్తింపు తెచ్చుకుంది. బిగ్‌బాస్ 13తో ఒక్కసారిగా ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తోంది.

## వన్డేల్లో అత్యధిక క్యాచ్‌లు.. రికీ పాంటింగ్ రికార్డు సమం చేసిన కోహ్లీ



ఛాంపియన్స్ ట్రోఫీ లో భాగంగా ఇటీవల పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్‌లో 157వ క్యాచ్ అందుకున్న విరాట్ కోహ్లీ వన్డేల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న భారత ఆటగాడిగా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. తన 299వ మ్యాచ్‌లో కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. అప్పటిదాకా ఈ రికార్డు భారత జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దీన్ పేరిట ఉండేది. అజహరుద్దీన్ 334 మ్యాచ్‌లలో 156 క్యాచ్‌లు అందుకున్నాడు.అయితే కోహ్లీ ఇవాళ అస్ట్రేలియాతో జరుగుతున్న సెమీఫైనల్ మ్యాచ్‌లో తన క్యాచ్‌ల రికార్డును మరింత మెరుగుపర్చుకున్నాడు. 160వ క్యాచ్ అందుకోవడం ద్వారా ఆస్ట్రేలియా టీమ్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ రికార్డును సమం చేశాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో జోష్ ఇంగ్లిష్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకోవడం ద్వారా ఈ ఘనత సాధించాడు. ప్రస్తుతం అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌ల రికార్డు శ్రీలంక టీమ్ మాజీ కెప్టెన్ మహేళ జయవర్ధనే పేరిట ఉంది.మహేళ జయవర్ధనే అంతర్జాతీయ వన్డేల్లో మొత్తం 218 క్యాచ్‌లు అందుకున్నాడు. ఆ తర్వాత 160 క్యాచ్‌లతో రికీ పాంటింగ్ రెండో స్థానంలో ఉన్నాడు. ఇవాళ పాంటింగ్ రికార్డును కోహ్లీ సమం చేశాడు. మరో క్యాచ్ అందుకుంటే వన్డేల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న రెండో ఆటగాడిగా కోహ్లీ కొత్త రికార్డు నెలకొల్పనున్నాడు.

## స్టీవ్ స్మిత్ హాఫ్ సెంచరీ.. జడేజాకు రెండు వికెట్లు



దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో.. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. 68 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ కొట్టాడు. స్పిన్నర్లకు అనుకూలిస్తున్న పిచ్‌పై.. స్టీవ్ స్మిత్ చాలా ఓపికగా ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఆస్ట్రేలియాకు భారీ స్కోర్ అందించాలన్న దీక్షతో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. మరో వైపు ఆస్ట్రేలియా త్వరత్వరగా రెండు వికెట్లు కోల్పోయింది. లబుషేన్, ఇంగ్లిష్ వికెట్లను చేజార్చుకున్నది. ఈ రెండు వికెట్లను జడేజా తీసుకున్నాడు.అయితే ఈ మ్యాచ్‌లో జడేజాకు అంపైర్ వార్నింగ్ ఇచ్చాడు. అతను చేయికి బ్యాండేజీ పెట్టుకుని బౌలింగ్ చేశాడు. దీంతో అంపైర్ ఆ బ్యాండేజీ తీయించాడు. తాజా సమాచారం ప్రకారం ఆస్ట్రేలియా 31 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 162 రన్స్ చేసింది.

## ట్రావిస్ హెడ్ ఔట్.. వికెట్ తీసిన వరుణ్..



దుబాయ్: ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ .. 39 రన్స్ చేసి ఔటయ్యాడు. చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో.. ఆస్ట్రేలియా రెండో వికెట్ కోల్పోయింది. స్పిన్నర్ వరున్ చక్రవర్తి.. ఖాతాలో ట్రావిస్ వికెట్ వెళ్లింది. భారీ షాట్‌కు ప్రయత్నించిన ట్రావిస్.. లాంగ్ ఆఫ్‌లో గిల్‌కు క్యాచ్ ఇచ్చాడు. ట్రావిస్ కొన్ని షాట్లతో అలరించాడు. షమీ వేసిన ఇన్నింగ్స్ అయిదో ఓవర్‌లో అతను హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. భారీ స్కోర్ దిశగా వెళ్తున్నట్లు కనిపించిన ట్రావిస్.. స్పిన్నర్ వరుణ్‌కు చిక్కాడు. 33 బంతుల్లో అయిదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 రన్స్ చేశాడు ట్రావిస్.తాజా సమాచారం ప్రకారం ఆస్ట్రేలియా 11 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 66 రన్స్ చేసింది. స్మిత్, లబుషేన్ క్రీజ్‌లో ఉన్నారు.

## సెమీఫైనల్‌లో గిల్, జడేజాతో అంపైర్ గొడవ!.. సర్దిచెప్పిన కోహ్లీ,రోహిత్!!

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న కీలక తొలి సెమీఫైనల్ మ్యాచ్ లో అంపైర్ల ప్రవర్తన కాస్త తేడాగా అనిపిస్తోంది. భారత ఆటగాళ్లతో అంపైర్ ప్రవర్తిస్తోన్న తీరు సరిగ్గా లేదు. ప్రతీ విషయంలో మనోళ్లతో వాదిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ కు దిగిన ఆసీస్ లో ట్రావిస్ హెడ్.. భారత బౌలర్లపై దూకుడుగా ఆడాడు. బౌండరీలు, సిక్సర్లతో కాసేపు హోరెత్తించాడు. దీంతో ఆసీస్ బలమైన పునాది వేసేలానే కనిపించింది. అతడు ఇలానే దూకుడు కొనసాగిస్తే భారత్ కు కాస్త ప్రమాదమే అనిపించింది.ఎఔఆ లబ ంఙూ: మిల్ గయా టీమిండియా 'హెడే'క్ టాబ్లెట్! “ఎఔఆ లబ ంఙూ: మిల్ గయా టీమిండియా 'హెడే'క్ టాబ్లెట్! “ఈ క్రమంలోనే కెప్టెన్ రోహిత్ శర్మ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని రంగంలోకి దించగా.. అతడు వచ్చీ రాగానే 9వ ఓవర్లో రెండో బంతికే హెడ్ ను పెవిలియన్ పంపాడు. హెడ్ భారీ షాట్ కు ప్రయత్నించి క్యాచ్ ఔట్ అయ్యాడు. గాల్లోకి ఎగిరిన హెడ్ బంతిని.. లాంగ్ ఆన్ లో ఫీల్డింగ్ చేస్తున్న గిల్ పరిగెత్తుకుంటూ వచ్చి క్యాచ్ పట్టి ఔట్ చేశాడు. దీంతో 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాది 39 పరుగులు చేసిన హెడ్.. రెండో వికెట్ గా పెవిలియన్ చేరాడు.’రోహిత్ పట్ల ఎంతో గర్వంగా ఉన్నా' - బాడీ షేమింగ్‌పై షామా మేడమ్ యూటర్న్!!'”రోహిత్ పట్ల ఎంతో గర్వంగా ఉన్నా' - బాడీ షేమింగ్‌పై షామా మేడమ్ యూటర్న్!!”అయితే గిల్ పట్టిన క్యాచ్ పై అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ కాస్త అసహనం వ్యక్తం చేసినట్లు కనిపించింది. వెంటనే గిల్ ను పిలిచి స్మాల్ వార్నింగ్ ఇచ్చినట్లు వీడియోలో అర్థమైంది. ఇద్దరి మధ్య కాసేపు కన్వర్జేషన్ జరగడం క్యాచ్ విషయంలో అంపైర్ అసంతృప్తిగా ఉన్నట్లు అనుమానాలకు దారీ తీసింది. బంతిని ఎక్కువ సేపు చేతుల్లోనే ఉంచుకోని, పూర్తి నియంత్రణ వచ్చిన తర్వాతే వదిలేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

# రెండు వారాలు నేలపై నిద్రిస్తే మీ శరీరంలో కలిగే అద్భుత మార్పులు ఇవే!



మీరు ఎప్పుడైనా నేలపై పడుకోవాలని ఆలోచించారా? వెన్ను నొప్పి లేదా అసౌకర్యంతో బాధపడుతున్నారా? మీ నిద్రను మెరుగుపరచుకోవడానికి ఒక సహజమైన మార్గం కోసం వెతుకుతున్నారా? ఇదిగో దీనికి చక్కటి పరిష్కారం. నేలపై నిద్రించడం వల్ల ఆనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేది శతాబ్దాలుగా అనేక సంస్కృతులలో ఆచరించబడుతున్న ఒక పద్ధతి. ఇది మీ శరీరం , మీ నిద్ర నాణ్యత రెండింటికీ అనేక ప్రయోజనాలను అందిస్తుందని నమ్ముతారు. నేలపై నిద్ర వెనుక ఉన్న కారణం: మనం మృదువైన పరుపులపై పడుకోవడానికి అలవాటు పడ్డాం, కానీ నేలపై పడుకోవడం మన శరీరానికి మరింత సహజమైన, ఆరోగ్యకరమైన స్థితి అని నిపుణులు చెబుతున్నారు.. నేలపై పడుకోవడం వల్ల వెన్నెముక సరైన అమరికలో ఉంటుంది, శరీరం బరువు సమానంగా పంపిణీ అవుతుంది మరియు శరీరం యొక్క సహజ వంపులు మద్దతు పొందుతాయి. ఇది మంచి భంగిమకు, వెన్ను నొప్పి నుండి ఉపశమనానికి మరియు మొత్తం శ్రేయస్సు మెరుగుదలకు దారితీస్తుందని నమ్ముతారుమొదటి వారం ప్రారంభ మార్పులు: మొదటిసారి నేలపై పడుకోవడం కొంచెం సవాలుగా అనిపించవచ్చు. శరీరం మృదువైన పరుపుకు అలవాటు పడి ఉంటుంది కాబట్టి, నేల యొక్క దృఢత్వానికి సర్దుబాటు చేయడానికి కొంత సమయం పట్టవచ్చు. మొదటి కొన్ని రాత్రులు మీకు కొంచెం అసౌకర్యంగా అనిపించవచ్చు లేదా కండరాలు కొంచెం నొప్పిగా ఉండవచ్చు. ఇది సాధారణం, మీ శరీరం కొత్త నిద్ర ఉపరితలానికి అలవాటు పడుతోంది. అయితే, మొదటి వారం గడిచేకొద్దీ, మీరు కొన్ని సానుకూల మార్పులను గమనించడం ప్రారంభిస్తారు. చాలామంది మొదట గమనించేది వారి వెన్ను నొప్పిలో తగ్గుదల. నేలపై పడుకోవడం వెన్నెముకను సరైన స్థితిలో ఉంచడానికి సహాయపడుతుంది, ఇది వెన్నుపై ఒత్తిడిని తగ్గిస్తుంది , నొప్పిని తగ్గిస్తుంది. మీరు ఉదయం మరింత రిఫ్రెష్‌గా,దృఢంగా మేల్కొంటున్నట్లు కూడా గమనించవచ్చు. రెండవ వారానికి, మీ శరీరం నేలపై నిద్రించడానికి బాగా అలవాటుపడుతుంది. ప్రారంభ అసౌకర్యం చాలావరకు తగ్గిపోతుంది . మీరు నేలపై పడుకోవడం యొక్క పూర్తి ప్రయోజనాలను అనుభవించడం ప్రారంభిస్తారు. వెన్ను నొప్పిలో మరింత మెరుగుదల కనిపిస్తుంది. మీ భంగిమ కూడా మెరుగుపడటం గమనించవచ్చు. నేలపై నిద్ర భంగిమ కండరాలను బలపరుస్తుంది. ఇది నిటారుగా నిలబడటానికి, కూర్చోవడానికి సహాయపడుతుంది.  చాలా మంది నేలపై పడుకోవడం వల్ల వారి నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని నివేదిస్తున్నారు. ఇది మరింత లోతైన, విశ్రాంతి నిద్రకు దారితీస్తుంది, ఎందుకంటే శరీరం మరింత స్థిరంగా ఉంటుంది. మృదువైన పరుపులలో ఉండే కదలికలు తగ్గుతాయి. మంచి నిద్ర అంటే రోజంతా ఎక్కువ శక్తి, మెరుగైన మానసిక స్థితి. కొంతమంది వారి జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని వెల్లడైది. నేలపై పడుకోవడం శరీరంలోని నాడీ వ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వెన్ను, కీళ్ల సమస్యలు ఉంటే: నేలపై నిద్రించడం చాలా మందికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ఇది అందరికీ సరిపోకపోవచ్చు. మీకు ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉంటే, ముఖ్యంగా వెన్ను లేదా కీళ్ల సమస్యలు ఉంటే, నేలపై నిద్రించడం ప్రారంభించే ముందు మీ వైద్యుడితో మాట్లాడటం ముఖ్యం. చల్లని వాతావరణంలో నేలపై పడుకోవడం కొంతమందికి అసౌకర్యంగా ఉండవచ్చు, కాబట్టి తగినంత వెచ్చగా ఉండేలా చూసుకోవాలి. నేలపై పడుకోవడం చాలా కష్టంగా అనిపిస్తే, సన్నని చాప లేదా దుప్పటిని ఉపయోగించి ప్రారంభించవచ్చు . క్రమంగా మందాన్ని తగ్గించవచ్చు.

# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు.. 17 రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ!

జీవిత ప్రయాణంలో ప్రతి మలుపులోనూ ఎన్నో ప్రశ్నలు మనల్ని వెంటాడుతుంటాయి. కానీ, మన ఆరోగ్యం విషయానికి వస్తే, సమాధానం మన ప్లేట్‌లోనే దాగి ఉంది! మనం తినే ప్రతి ముద్ద, మన కణాల నిర్మాణానికి పునాది వేస్తుంది. అది ఆరోగ్యాన్ని పెంచే అమృతమా, లేక వ్యాధులను ఆహ్వానించే విషమా అనేది మన చేతుల్లోనే ఉంది. శరీరానికి నిజమైన సూపర్ ఫుడ్స్ నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎర్ర మాంసాలు , చక్కెర పానీయాలు మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. ఇవి రుచికి బాగుండొచ్చు కానీ, వీటి ప్రభావం మాత్రం భయంకరమైనది. ఈ ఆహారపు అలవాట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రకృతి మనకు అద్భుతమైన రక్షణ కవచాన్ని కూడా ఇచ్చింది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు యాంటీఆక్సిడెంట్లను , కణాలను దెబ్బతినకుండా రక్షించే సమ్మేళనాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి నిజమైన సూపర్ హీరోలు! "ప్రతి భోజనం ఆరోగ్యం , హాని మధ్య ఒక ఎంపిక" అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో సహా జీవనశైలి మార్పుల ద్వారా 30-50% క్యాన్సర్ కేసులను నివారించవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. డ్రై ఫ్రూట్స్ వివిధ రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. డ్రై ఫ్రూట్స్... చిన్నవిగా కనిపించే ఈ ఆహార పదార్థాలు, మన ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం అపారం! జీవితకాలం పెంపు : "70 సంవత్సరాలు , అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిపై జరిపిన అధ్యయనంలో ఆసక్తి విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజువారీ నట్స్ వినియోగం ఆరోగ్యకరమైన జీవితకాలంతో సంబంధం కలిగి ఉందని కనుకొన్నారు. ఈ అధ్యయనంలో 9,916 మంది పాల్గొన్నారు. వారిలో సాధారణ తీసుకోవడం లేనిది, అరుదుగా, వారానికి లేదా రోజువారీగా వర్గీకరించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సేర్విన్గ్స్ నట్స్ తీసుకోవడం వల్ల అఎఆ మరణాలు, క్యాన్సర్ మరణాలతో పాటు అన్ని కారణాల మరణాల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు గట్టిగా చెబుతున్నారు.17 రకాల క్యాన్సర్ల ప్రమాద ముప్పును రక్షణ: ప్రతిరోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినడం వలన రొమ్ము, పెద్దప్రేగు , క్లోమ క్యాన్సర్‌లతో సహా ఏకంగా 17 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉన్న బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఆక్సీకరణ ఒత్తిడి , మంటను తగ్గిస్తాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి , మంటలే క్యాన్సర్ అభివృద్ధికి ప్రధాన కారకాలు. " వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, పాలీఫెనోల్‌లు ఉన్నాయి, ఇవి కణితి పెరుగుదలను నిరోధిస్తాయి. బాదం , ఎండుద్రాక్ష ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది . పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా సహజమైన, పోషక-నిండిన రక్షణగా కూడా పనిచేస్తుంది. కనుక మీ ఆహారపు అలవాట్లు అంతంత మాత్రంగా ఉన్నా, డ్రై ఫ్రూట్స్ మాత్రం మీ ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పుడే మీ ఆహారపు అలవాట్లను మార్చుకోండి, డ్రై ఫ్రూట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి . ఆరోగ్యకరమైన, క్యాన్సర్ లేని జీవితాన్ని మీ సొంతం చేసుకోండి!



# ఊబకాయం ఎందుకు వస్తుంది? తగ్గటానికి ఏం చెయ్యాలి? తెలుసుకోండి!

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఊబకాయం కారణంగా చాలామంది చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఊబకాయంతో పాటు వచ్చే సమస్యలతో కొంతమంది చిన్న వయసులోనే ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అయితే అసలు ఊబకాయం రావడానికి కారణాలు ఏమిటి? ఎందువల్ల ఊబకాయం వస్తుంది? అన్నది ప్రస్తుతం తెలుసుకుందాం. ఊబకాయం ఇందుకే ప్రస్తుతం ఇళ్లల్లో వండుకునే వారి సంఖ్య బాగా తగ్గుతుంది. సమయానికి కడుపు నింపుకోవడం కోసం బయట దొరికే ఇన్స్టెంట్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తింటున్నారు. చాలామంది అయితే ఆహారంలో వాడే హానికరమైన మసాలాలు, నూనెల కారణంగా మన శరీరానికి అవసరానికి మించిన క్యాలరీలు అందడం వల్ల కొవ్వు పెరిగిపోతుంది. ఇక ఈ పేరుకుపోయిన కొవ్వును కరిగించడం కోసం కనీసం వ్యాయామమైనా చేయాలి.  నిద్రలేమితో ఊబకాయం సమస్య ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామానికి కూడా సమయం లేకుండా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. శరీర భాగాలు ప్రతిరోజూ కదిలించకపోతే వ్యాయామం చెయ్యకపోతే కచ్చితంగా ఉబకాయ బాధితులుగా మారతారని చెబుతున్నారు. అంతేకాదు శరీరానికి సరిపడా నిద్ర లేకపోయినా ఊబకాయం సమస్య వస్తుందని చెబుతున్నారు. ఒత్తిడితోనూ ఆందోళనతోను ఊబకాయ బాధితులుగా మారతారని హెచ్చరిస్తున్నారు. ఊబకాయ బాధితులు కావొద్దంటే ఇలా చెయ్యండి ఊబకాయ బాధితులుగా మారకుండా ఉండాలి అంటే ముఖ్యంగా ఈ విషయాలపైన శ్రద్ధ వహించాలి. తీసుకునే ఆహారం పట్ల అవగాహన ఉండాలి. ప్రతిరోజు మనం ఏం తింటున్నాం? ఏం తినకూడదు? అనే విషయాలు తెలుసుకోవాలి. ఆకుకూరలు, కూరగాయలతో పాటు పోషకాహారాన్ని ఎంచుకొని తినాలి. ఇక వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది  ఈ అలవాట్లతో ఊబకాయానికి చెక్ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ప్రతిరోజు నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందే భోజనాన్ని పూర్తిచేయాలి. రాత్రి వేళల్లో ఫోన్ వాడకం తగ్గించి 7 , 8 గంటల పాటు నిద్రపోయేలా చూసుకోవాలి. ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రశాంతంగా ఉండడానికి ధ్యానం, యోగ వంటివి చేయాలి. ఇలా చేస్తే ఊబకాయం సమస్య నుండి కాస్త ఉపశమనం లభిస్తుంది. ఊబకాయ సమస్యను అధిగమించాలి అనుకునేవారు ఎందుకు బరువు పెరుగుతున్నామనేది తెలుసుకోవాలి. తదనుగుణంగా



# ఆరోగ్య సంజీవిని.. రోజూ ఉదయాన్నే ఈ ఆకులు ఐదు తింటే సర్వరోగాలు మాయం..!

ప్రకృతి మనకు అందించిన గొప్ప వరాలలో వేప ఒకటి. వేప చెట్టులోని ప్రతి భాగం – ఆకులు, పువ్వులు, బెరడు, విత్తనాలు – ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా వేప ఆకులను ఆయుర్వేదంలో వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. నేటి ఆధునిక కాలంలో కూడా, వేప ఆకుల ప్రాముఖ్యత ఏ మాత్రం తగ్గలేదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 వేప ఆకులను నమలడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పురాతన కాలం నుండి ఆరోగ్య సంజీవని: వేప చెట్టును "అరిష్ట" అని కూడా పిలుస్తారు, దీని అర్థం సంస్కృతంలో "సమస్త రోగాలను నివారించేది". పురాతన కాలం నుండి, వేప ఆకులను ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. చర్మ సమస్యల నుండి జీర్ణ సంబంధిత వ్యాధుల వరకు, వేప అనేక రకాల అనారోగ్యాలను నయం చేయడంలో సహాయపడుతుంది.ఖాళీ కడుపుతో వేప ఆకుల ప్రత్యేకత ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు మరింత ఎక్కువ. ఎందుకంటే, రాత్రంతా ఉపవాసం ఉన్న తర్వాత, మన శరీరం పోషకాలను గ్రహించడానికి సిద్ధంగా ఉంటుంది. వేప ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీబ్యాక్టీరియల్, యాంటీవైరల్ గుణాలు నేరుగా శరీరానికి అందుతాయి. మధుమేహం నియంత్రణ: వేప ఆకుల్లోని యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి, గ్లూకోజ్ స్థాయిలను తగ్గించవచ్చు. వేప ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, అంటువ్యాధులు, ఇతర వ్యాధుల నుండి రక్షిస్తాయి.  5 చర్మ సౌందర్యం: వేప ఆకులు చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలు, మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. వేప ఆకుల్లోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై ఉండే బ్యాక్టీరియాను నాశనం చేసి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. వేప ఆకులు ప్రేగులలోని హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి' రక్త శుద్ధి: వేప ఆకులు రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని విషపదార్థాలను తొలగించి, రక్తాన్ని శుభ్రపరుస్తాయి. తద్వారా, అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు. వేప ఆకులను నమలడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది, చిగుళ్ళు బలపడతాయి. వేప పుల్లలతో పళ్ళు తోముకోవడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. వేప ఆకులను ఎలా ఉపయోగించాలి?: ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 తాజా వేప ఆకులను బాగా కడిగి నమిలి తినండి. చేదుగా అనిపిస్తే, కొద్దిగా నీరు త్రాగవచ్చు. మీరు వేప ఆకుల రసాన్ని కూడా తీసుకోవచ్చు. అయితే గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు వేప ఆకులను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అధిక మోతాదులో వేప ఆకులను తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, వికారం వంటి దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉంది.



శ్రీచక్ర





# సినిమా



## వేశ్య కథ ఉత్తమ ఆస్కార్ చిత్రంగా




97వ ఆస్కార్ అవార్డుల కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి ఉత్తమ చిత్రంగా 'అనోరా' అనే రొమాంటిక్ చిత్రం నిలిచింది. ఉత్తమ అవార్డుతో పాటు, మరో నాలుగు విభాగాల్లో అస్కార్ అవార్డులను దక్కించుకోవడం విశేషం. ఉత్తమ నటి, ఉత్తమ డైరెక్టర్, ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్ ఇలా ఐదు విభాగాల్లో ఆస్కార్ వేడుకలో మెరిసింది 'అనోరా'. అయితే ఇది ఓ వేశ్య కథ కావడం విశేషం. రష్యాకి చెందిన కోటీశ్వరుడి కుమారుడు చదువుకోవడానికి ఆమెరికా వెళ్తాడు. అక్కడ అనుకోకుండా ఓ వేశ్యని కలుస్తాడు. వారం పాటు తనతో ఉండేలా ఆ వేశ్యతో డబ్బులిచ్చి అగ్రిమెంట్ చేసుకుంటాడు. కానీ కొన్ని రోజులకే వేశ్య ప్రేమలో పడి ఆమెని పెళ్లిచేసు కుంటాడు. కానీ ఈ విషయాలు ఇంట్లో తెలిసి ఆ కుర్రాడిని తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లిపోతారు.. మళ్ళీ రణ్వీర్ అంటారేంటి? దీంతో ఆ వేశ్య ఏమైందా? ఆ పరిస్థితిని ఎలా అధిగమించింది? ఈ కథ ఎలా కంచికి చేరింది? అన్నది కథ. ఇది వేశ్య కథ కావడంతో 18 ప్లస్ వారికే అనుమతి తో ఆడిన చిత్రమిది.

థియేట్రికల్ రిలీజ్ లో ఈ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. చాలా మంది ప్రేక్షకులు మెచ్చిన చిత్రంగా నిలిచింది. సినిమాలో బోల్డ్ సన్నివేశాలున్నా? అవన్నీ కథలో భాగంగా వచ్చేవి. కమర్శియల్ కోణంలో ఎక్కడా జొప్పించినట్లు ఉండవు. ద్వితియార్ధం ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది. క్లైమాక్స్ ఆశ్చర్య పరుస్తుంది. ఇలా అడుగడుగునా సినిమా కి పాజిటివ్ వైబ్ ఉంది. ఎక్కడా విమర్శలు తలెత్తలేదు. అయితే 18 ఏళ్ల పైబడిన వారికే అనుమతి అంటే? సినిమా పై ఓ రకమైన అభిప్రాయం ఏర్పడుతుంది. కానీ ఈ కథలో మహిళను పరిస్థితులు ఎలాంటి పరిస్థితుల్లో పడుపు వృత్తికి ప్రేరేపిస్తాయి? అన్నది ఎంతో గొప్పగా హైలైట్ అయింది. ఆ సన్నివేశాల్ని ఎంతో హృద్యంగానూ హైలైట్ చేసారు. దీంతో మరో ఆలోచన లేకుండా ఆస్కార్ ఉత్తమ చిత్రంగా ఎంపికైంది.




## దేవర 2 పైనే అసలు డౌట్.. మళ్ళీ రణ్వీర్ అంటారేంటి?'

: 'దేవర' మొదటి భాగం మంచి వసూళ్లు సాధించినప్పటికీ సినిమా అవుట్‌పుట్ పట్ల ఎన్టీఆర్ పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదనే టాక్ అప్పట్లోనే వినిపించింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ విషయంలో ప్రధానంగా ఎన్టీఆర్ పెర్ఫార్మెన్స్, అనిరుధ్ సంగీతం మాత్రమే ప్లస్ పాయింట్స్ అయ్యాయి. ముఖ్యంగా అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని సీన్లను మరో లెవల్‌కి తీసుకెళ్లిందన్న అభిప్రాయమే ఎక్కువగా వచ్చింది. ఇక కొరటాల శివ మేకింగ్‌పై, కథా సరళిపై మిశ్రమ స్పందన రావడంతో 'దేవర 2' ఉంటుందా లేదా అనే అనుమానాలు అప్పట్నుంచే నెలకొన్నాయి. కానీ కొరటాల ఈ ప్రాజెక్టుపై ఇంకా పని చేస్తున్నట్లు టాక్ వస్తోంది. ఇక ఎన్టీఆర్ ప్రస్తుతం హిందీ బిగ్ బడ్జెట్ మూవీ 'వార్ 2' చివరి షెడ్యూల్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా పక్కా 1000 కోట్ల మార్కెట్ కలిగిన బొమ్మగా చెప్పుకుంటున్నారు. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఇంటెన్స్‌గా ఉండబోతుందని ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చేసింది. మరి ఈ మూవీ బ్లాక్‌బస్టర్ అయితే ఆ కలెక్షన్స్ డబుల్ అవ్వొచ్చు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కబోయే సినిమా కూడా భారీ లెవెల్ ప్రాజెక్ట్ అవ్వబోతుంది. ఇది హై వోల్టేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతుందని టాక్. ఇలా వరుసగా 1000 కోట్ల బిజినెస్ గల సినిమాలు లైనప్ చేసుకుంటున్న ఎన్టీఆర్‌కి 'దేవర 2' కూడా అదే స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉంటుంది. ఇదిలా ఉండగా కొరటాల శివ మాత్రం 'దేవర 2' స్క్రిప్ట్‌పై మళ్లీ మళ్లీ పని చేస్తున్నట్లు సమాచారం. మొదటి పార్ట్‌కు వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా స్క్రిప్ట్‌లో మార్పులు చేయాలని చూస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. అలాగే ఈసారి మళ్ళీ బాలీవుడ్ మార్కెట్‌ను ఫోకస్ చేయాలని డిసైడ్ అయిన కొరటాల, హిందీ ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసేలా కథను ప్లాన్ చేస్తున్నాడట. దీనిలో భాగంగా హిందీ స్టార్ హీరో రణ్వీర్ సింగ్ కోసం ఓ ప్రత్యేకమైన పాత్రను డిజైన్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే విలన్ పాత్రలో ఫస్ట్ పార్ట్ లో సైఫ్ అలీ ఖాన్



నటించిన విషయం తెలిసిందే. ఇక న్యూ రోల్ కోసం త్వరలోనే రణ్వీర్‌తో చర్చలు జరపనున్నారని కూడా టాక్ ఉంది. అయితే అసలు 'దేవర 2' ఉంటుందా లేదా అన్న అనుమానాల మధ్య రణ్వీర్ సింగ్ పాత్ర ఉంటుందని అంటుండడం నమ్మడానికి కొద్దిగా కష్టంగా ఉంది. ఎన్టీఆర్ క్రేజ్ నార్త్‌లో పెరుగుతుండటంతో బాలీవుడ్ నుంచి బడా హీరోలు ఈ సినిమాలో ఉంటే మరింత ప్లస్ అవుతుందని కొరటాల ఆలోచించి ఉండొచ్చు. ఇక మరోవైపు 'దేవర 2'కి సంబంధించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇంకా రాలేదు. కొరటాల శివ మాత్రం ఎన్టీఆర్‌తో 'దేవర 2' ఉంటుందని ఆ మధ్యం బలంగా చెప్పుకుంటున్నారు. కానీ తారక్ లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్ లో కూడా ఆ నమ్మకం కలగడం లేదు. ఏదేమైనా పూర్తిగా ఎన్టీఆర్ చేతుల్లోనే ఉంది. కొరటాల స్క్రిప్ట్ ను అంతకుమించి అనేలా సెట్ చేస్తే తప్ప సెట్స్ పైకి రాకపోవచ్చు. ఇప్పుడు 'వార్ 2' ఽ 'ప్రశాంత్ నీల్ మూవీ' పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ఈ సినిమా విషయంలో స్పష్టత ఇవ్వొచ్చు. కానీ ఇప్పటివరకు 'దేవర 2' విషయంలో సస్పెన్స్ గాసిప్స్ తప్పవు.

## మెగాస్టార్ తో 157..అనిల్ ముందు బిగ్ ఛాలెంజ్!



మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనిల్ రావిపూడి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. అనిల్ మార్క్ కామెడీ ఎంటర్ టైనర్ ఇది. చిరంజీవి లో కామెడీ టైమింగ్ ని బేస్ చేసుకుని అనిల్ స్టోరీ సిద్ధం చేసాడు. ఈ స్టోరీకి చిరంజీవి ఎంతగా కనెక్ట్ అయ్యారు? అన్నది ఇప్పటికే రివీల్ చేసారు. చాలా కాలం తర్వాత గొప్ప కామెడీ చిత్రం చేస్తున్నట్లు రివీల్ చేసారు. సమ్మర్ లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అనిల్ ప్రథమార్ధం పై వర్క్ చేస్తున్నాడు. రెండు ఫన్ సీక్వెన్సెస్ ఫైనల్ అయినట్లు తెలిపారు. స్క్రిప్ట్ సహా సన్నివేశాలన్నీ తాము ఊహించిన దానికంటే గొప్పగా వస్తున్నాయని అనిల్ తెలిపాడు. ఇందులో చిరంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. ఇందులో వాస్తవం ఎంతో తేలాలి. అయితే ఈ సినిమాతో అనిల్ ముందు బిగ్ ఛాలెంజ్ కూడా ఉంది. ఇప్పటి వరకూ అనిల్ సినిమాలు ఫెయిల్ అవ్వలేదు. చేసిన సినిమాలన్నీ మంచి ఫలితాలు సాధించాయి. 'పటాస్' నుంచి మొన్నటి 'సంక్రాంతికి వస్తున్నాం' వరకూ అన్ని మంచి వసూళ్లు సాధించిన చిత్రాలే. సంక్రాంతి సినిమా




## శేష్ ఇంత లేట్ చేస్తే ఎలా?

ఎవరైనా సరే తాము చేసిన సినిమాలకు వచ్చే రిజల్ట్స్ ను బట్టే నెక్స్ట్ స్టెప్ వేస్తారు. సినిమా మంచి హిట్ అయితే, దాన్ని కాపాడుకోవడానికి అంతకంటే మంచి కథ కోసం కొంచెం ఆలస్యమైనా వెయిట్ చేస్తారు. అదే సినిమా ఫ్లాప్ అయితే మరోసారి అలాంటి ఫ్లాప్ రాకూడదనే ఆలోచనతో మరింత జాగ్రత్త పడతారు. అడివి శేష్ ఇప్పుడు ఆ కోవలోకే వస్తాడు. కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తాడనే పేరు తెచ్చుకున్న అడివి శేష్ నుంచి హిట్2 తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. అంటే శేష్ నుంచి సినిమా వచ్చి రెండేళ్లు దాటి పోయింది. మంచి కంటెంట్ ఉన్న సినిమాలే చేయాలనే రూల్ పెట్టుకుని దానికనుగుణంగానే శేష్ అడుగులేయడంతో తన సినిమాల విషయంలో లేటవుతూ వస్తుంది. ఎన్నో జాగ్రత్తలు తీసుకుని ఎంతగానో ఆలోచించిన శేష్ ఒకేసారి రెండు సినిమాలను సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం డెకాయిట్, జి2 సినిమాలను సమాంతరంగా పూర్తి చేస్తున్న అడివి శేష్ ఆ సినిమాలను ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడనే విషయంలో మాత్రం క్లారటీ లేదు. ఆ రెండు సినిమాలూ ఇంకా షూటింగ్ ను పూర్తి చేసుకోలేదు. డెకాయిట్ షూటింగ్ హీరోయిన్ మారడం వల్ల లేటవుతుంది. ముందు శృతి హాసన్ ను హీరోయిన్ గా అనుకున్నారు. కానీ మధ్యలో శృతి తప్పుకోవడంతో మృణాల్ జాయినైంది. క్యాస్టింగ్ ప్రాబ్లమ్ తో డెకాయిట్ లేటవుతుందని టాక్ వినిపిస్తుంది. అందుకే డెకాయిట్ ఇంకా రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకోలేదు. దీంతో పాటూ భారీ అంచనాలతో తెరకెక్కుతున్న గూఢచారి2 షూటింగ్ కూడా నత్తనడకనే సాగుతుంది. తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి సమాంతరంగా తెరకెక్కుతుండటం వల్లే షూటింగ్ లేటవుతుందంటున్నారు. ఈ రెండు సినిమాలు 2025లోనే రిలీజవుతాయంటున్నారు ఎప్పుడనేది మాత్రం తెలియడం లేదు. సమ్మర్ వరకు ఏ స్లాట్ ఖాళీగా లేదు. పోనీ, దసరా దీపావళిలో ఏదొక సీజన్ ను చూసుకుందామనుకుంటే పాన్ ఇండియా సినిమాలు ఆల్రెడీ కర్చీఫ్ వేసేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో శేష్ ముందుగా ఏదొక డేట్ ను ఫిక్స్ చేసుకోవడం ఎంతో అవసరం. అయినా శేష్ అంత టాలెంట్ పెట్టుకుని సినిమా సినిమాకీ రెండేళ్ల గ్యాప్ తీసుకోవడం మాత్రం కరెక్ట్ కాదు. దీని వల్ల తన క్రేజ్ ను కాపాడుకోవాలనుకోవడం బానే ఉంది కానీ రెండేళ్ల వరకు శేష్ లాంటి హీరో స్క్రీన్ పై కనిపించకపోతే అందరూ తనను మర్చిపోయే ఛాన్స్ కూడా ఉంది. కాబట్టి ఇకనైనా శేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఆలస్యం చేయకుండా ఉంటే బెటర్.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**